



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 46 | ది.16-4-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## జపాన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం..



హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్తాప్రభ) : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జపాన్ పర్యటనకు బయలుదేరుతోంది. ఈ నెల 16 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. టోక్యో, మౌంట్ ఫ్యూజీ, ఒసాకా, హిరోషిమా తదితర నగరాల్లో పర్యటన సాగుతుంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక సాంకేతిక రంగాల్లో సహకారం ప్రధాన ఉద్దేశంగా సాగుతున్న ఈ పర్యటనలో పలు సంస్థలతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం చర్చలు జరుపుతుంది.

# కేంద్ర గిరిజన వర్సిటీ నిర్మాణ పూర్తికి సహకారం : సీఎం చంద్రబాబు

## ముఖ్యమంత్రిని కలిసిన వర్సిటీ వీసీ, అధికారులు



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి....భవనాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం చెప్పారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా...ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా...ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని వర్సిటి అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రం నుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు. 2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటి నుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని....నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువులు సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# మతకలహాలు సృష్టించాలన్నదే వైసీపీ కుట్ర : హెూంమంత్రి వంగలపూడి అనిత

- గతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం
- పాస్టర్ ప్రవీణ్ మృతిపైనా తప్పుడు ప్రచారం
- టీటీడీపై బురదజల్లేందుకు నిత్యం విషప్రచారం
- శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులు
- తిరుపతి లడ్డూ విషయంలో సిట్ విచారణ పూర్తి చేయగానే బాధ్యులపై చర్యలు
- మంత్రి మండలి సమావేశం అనంతరం మీడియాతో హెూంమంత్రి అనిత



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** మత కలహాలు సృష్టించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులకు దిగుతోందని ఆమె స్పష్టం చేశారు. అందులో భాగంగానే పాస్టర్ ప్రవీణ్ ప్రమాదంలో మృతి చెందినా హత్యగా చిత్రీకరించేందుకు తప్పుడు ప్రచారం చేశారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై బురదజల్లేందుకు నిత్యం విషప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేసిన విషయాన్ని హెూంమంత్రి అనిత ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ స్వయంగా పింక్ డైమండ్ లేదని తేల్చి చెప్పినా విషప్రచారం చేశారని హెూంమంత్రి పేర్కొన్నారు. ఇటీవల నరసన్నపేటలోని ఆలయ సమీపంలో జీసస్ వాక్యాలు రాయించడం..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించడం వైసీపీ కుట్రే అన్నారు. తిరుమల అనేది పవిత్ర స్థలం.. సున్నితమైన అంశమైనందున వైఎస్ఆర్సీపీ నాయకులు టీటీడీ కేంద్రంగా విష ప్రచారాలు చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా గతంలో పనిచేసిన వ్యక్తి అయి ఉండి కూడా రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గమన్నారు. టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారన్నారు. టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ప్రయత్నాలు సాగనివ్వబోమన్నారు. తిరుపతి లడ్డూ విషయంలో సిట్ విచారణ పూర్తి చేస్తామన్నారు. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..శిక్ష అనుభవించక తప్పదని హెూంమంత్రి తెలిపారు. అనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పి అసత్య కథనాలు రాశారని హెూంమంత్రి స్పష్టం చేశారు. 1100 మందితో జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని తాను చెబితే బలగాల మోహరింపు అని సాక్షి రాసిన ఉదంతాన్ని ఉదహరించారు. జగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనన్నారు. జగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఫ్యాక్షన్, నక్సలైట్ల సమస్యను ప్రక్షాళన చేసిన చంద్రబాబునాయుడుకు మతఘర్షణలు అణచం పెద్ద విషయం కాదని హెూంమంత్రి అనిత అన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణను మంత్రి మండలి ఆమోదించినట్లు హెూంమంత్రి అనిత వెల్లడించారు. సమాన, స్వేచ్ఛ హక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. రెల్లి కులస్థులకు కూడా ఒక శాతం రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త జనాభా లెక్కలు వస్తే తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ హాజరుకాలేకపోవడం అన్నది ఆరోపణ మాత్రమేనని మరోసారి హెూంమంత్రి అనిత మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. విద్యార్థుల సెల్ ఫోన్‌లను ట్రాక్ చేసి, టవర్ డంప్ తో వాస్తవాలను ఆధారాలతో సహా విశాఖ సీపీ బాగ్చీ తేల్చారన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నట్లు హెూంమంత్రి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే నేరాలు పెరగలేదని , పైగా టెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకునే సమయం చాలా తగ్గిందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం



**హైదరాబాద్,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం నోవాటెల్ హెూటల్‌లో ప్రమాదం తప్పింది. ఆయన హైదరాబాదులోని నోవాటెల్ హెూటల్‌ను సందర్శించిన సందర్భంలో, అక్కడి లిఫ్ట్‌లో అనుకోని సాంకేతిక అంతరాయం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్‌లో ఎనిమిది మంది మాత్రమే ఎక్కాల్సిన పరిమితి ఉన్నా, దాదాపు 13 మంది ఎక్కడంతో ఓవర్‌లోడ్ అయింది. దీంతో లిఫ్ట్ పనిచేయకపోగా, పైకి వెళ్లాల్సిన లిఫ్ట్ ఏకంగా కిందికి దిగడంతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు లోనయ్యారు.

**హెూటల్ సిబ్బంది, అధికారులు అప్రమత్తం..** ఈ ఘటన సమయంలో అక్కడ ఉన్న హెూటల్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండటంతో తక్షణమే లిఫ్ట్‌ను ఆపివేసి సమస్యను గుర్తించారు. లిఫ్ట్ తలుపులు ఓపెన్ చేసి, అందులో ఉన్నవారిని క్రమంగా బయటకు తీసే చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా వేరే లిఫ్ట్ ద్వారా గమ్యస్థానానికి తీసుకెళ్లారు. ఈ చర్యలతో ఎలాంటి పెద్ద ప్రమాదం జరగకుండా తప్పించగలిగారు. ఈ ఘటనపై హెూటల్ అధికారులు స్పందిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. లిఫ్ట్ మేనేజ్‌మెంట్‌లో మెరుగుదలలు తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సురక్షితంగా బయటపడినప్పటికీ, ఈ సంఘటన అధికార యంత్రాంగాన్ని కొంతకాలం పాటు తీవ్ర ఉద్విగ్నతకు గురి చేసింది. ఆపై సీఎం తన కార్యక్రమాలను యథావిధిగా కొనసాగించారు.

# ఆర్టీసీలో చరిత్రత్మాక ఘట్టం.. సీఎం ప్రజావాణి చొరవ

- 136 మందికి తిరిగి విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ యాజమాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు



**హైదరాబాద్,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి ప్రజావాణి చొరవతో, ఆర్టీసీ యాజమాన్యం అంగీకారంతో ఆర్టీసీ చరిత్రలో నూతన అధ్యయనానికి తెర లేచింది. ఆర్టీసీలో చరిత్రత్మాక ఘట్టం మంగళవారం ఆవిష్కృతమైంది. వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించబడ్డ 136 మంది ఉద్యోగులకు ఆర్టీసీ యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకుంది. ఇందులో కండక్టర్స్, డ్రైవర్స్, మెకానిక్స్, సెక్యూరిటీ ఘార్డ్స్ వంటి వాళ్ళు ఉన్నారు. ఆర్టీసీలో ఉద్యోగాలు కోల్పోయిన దాధాపు 472 మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ తప్పులను క్షమించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం ప్రజావాణిలో ఇంచార్జ్ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలకు కొన్ని నెలల క్రితం విజ్ఞప్తి చేశారు. చిన్నారెడ్డి, దివ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ ఉద్యోగుల అంశాన్ని తీసుకెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా సెర్ప్ సీఈఓ, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య మెంబర్ గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మెంబర్ కన్వీనర్ గా కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ ఆర్టీసీ ఉద్యోగుల విషయాన్ని పరిశీలించి తొలి విడతగా 136 ఉద్యోగులకు తిరిగి విధుల్లోకి తీడుకుంటూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 336 మంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వినేందుకు బ్యాచ్ వారీగా తేదీలను ఖారారు చేసి షెడ్యూల్ ప్రకటించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు చిన్నారెడ్డి, దివ్య సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నిసార్లు చెప్పినా మారరా..? మంత్రులపై బాబు సీరియస్..!



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఏపీలోని సచివాలయంలో ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో పలు విషయాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. అలాగే వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలో తాజా పరిణామాలపై వైసీపీ చేస్తున్న విమర్శలు, ప్రభుత్వానికి వస్తున్న చెడ్డపేరుపైనా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులపై చంద్రబాబు ఫైర్ అయినట్లు తెలుస్తోంది. కేబినెట్ లో ప్రధాన అజెండాపై చర్చ తర్వాత మంత్రులతో రాష్ట్రంలో పరిణామాలపై చంద్రబాబు చర్చించారు.. మతపరమైన విషయాల్లో వైసీపీ చేస్తున్న విమర్శలపై ప్రశ్నించారు. వీటికి మంత్రులు ఎందుకు గట్టిగా కౌంటర్ చేయడం లేదని చంద్రబాబు వారిని నిలదీసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తాజాగా తిరుపతిలో గోవుల మృతిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఫేక్ ఆరోపణలు చేసినా మంత్రులు ఎందుకు కౌంటర్ చేయలేదని మంత్రుల్ని చంద్రబాబు ప్రశ్నించారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ వ్యవహారంలోనూ మంత్రులు ఇలాగే నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలమవుతున్నారని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జిల్లాల్ని యూనిట్ గా తీసుకుని సంక్షేమ పథకాల అమలును జనంలోకి తీసుకెళ్లాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. అలాగే మంత్రుల పేషీల్లో సిబ్బంది చేస్తున్న వరుస తప్పిదాలపైనా సీఎం చంద్రబాబు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీని సీఎంవో జోక్యం చేసుకుని తప్పించిన వ్యవహారాన్ని చంద్రబాబు గుర్తుచేసినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రులు ఇకపై తప్పిదాలు జరగకుండా చూసుకుంటామని సీఎంకు చెప్పినట్లు సమాచారం.కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పలువురు మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారు. పలు కేబినెట్ భేటీల్లోనే మంత్రులు, ఎమ్మెల్యేల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఇప్పటికీ పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ అంచనాల్ని అందుకోలేకపోతున్నారనే అసంతృప్తి సీఎం చంద్రబాబులో కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పనితీరుపై రోజుకో సర్వేలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో మంత్రులు అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు వారికి సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి క్లాస్ తో మంత్రి వర్గ సమావేశం అనంతరం జరిగే పాత్రికేయ సమావేశంలో ఏకంగా నలుగురు మంత్రులు పాల్గొని వైసిపి గత పాలనపై, ప్రస్తుత అరాచకాలు చేస్తున్నట్టు ఆరోపిస్తూ మంత్రులు విమర్శలు చేయటం కొసమెరుపు.

# క్యాబినెట్ సమావేశం వివరాలు



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హెూం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు.

**సాంఘిక సంక్షేమం....** సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉప-వర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటు తనం ,సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది: గ్రూప్-I (12 కులాలు): 1% రిజర్వేషన్ బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ్, ఘాసి, గొడగలి, మెహతర్, పాకి, పామిడి, రెల్లి, సాప్రు గ్రూప్-II (18 కులాలు): 6.5% రిజర్వేషన్ అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు గ్రూప్-III (29 కులాలు): 7.5% రిజర్వేషన్ ఆది ద్రావిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హెూలేయ, హెూలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, ముండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ ఈ ఉపవర్గీకరణ కోసం 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను అనుసరించడం జరుగుతుంది.ఇది రెండు సైకిల్స్ లో(ఒక్కొక్కటి 1-100 వరకు) పనిచేస్తుంది.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాలకు విద్య మరియు ఉద్యోగ అవకాశాల్లో సమాన మరియు న్యాయమైన ప్రవేశం లభిస్తుందని దీని ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించి సామూహిక అభివృద్ధిని నిర్ధారించగలమని ప్రభుత్వం భావిస్తోంది.ఈ ఆర్డినెన్స్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అమల్లోకి వస్తుంది.

**2.పరిశ్రమలు & వాణిజ్యం:** వివిధ పరిశ్రమలు మరియు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల పెట్టుబడి ప్రతిపాదనలకు అనుగుణంగా 10.04.2025న జరిగిన SIPB సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపాదన, వాటికి అవసరమైన భూముల కేటాయింపు, సక్రమంగా ఆమోదించడం,మౌలిక వసతులను కల్పించడం ,సంబంధిత విధి విధానాల ప్రకారం ప్రోత్సాహకాల ప్రత్యేక ప్యాకేజీని విస్తరించడం వంటి అంశాలపై పరిశ్రమలు, వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (SIPB) జులై 2024 నుండి ఐదుసార్లు సమావేశమై రాష్ట్రంలో వ్యాపారనుగుణ వాతావరణ వేగాన్ని పెంచడానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తోంది.ఇప్పటివరకు, SIPB ద్వారా 4.23 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రూ. 4.62 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆమోదించింది.

# నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు - రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డా.ఎబ్రూా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6 గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## జగ్గిరెడ్డి కి వైసీపీ నేత రమణారావు అభినందనలు



**అమలాపురం,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి కి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకుడు కుంచే రమణారావు అభినందనలు తెలిపారు. గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృహంలో జగ్గిరెడ్డికి రమణారావు దుశ్శాలువాలు, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగ్గిరెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్సార్ సీపీ ని మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని రమణారావు వ్యక్తం చేశారు.జగ్గిరెడ్డిని అభినందించిన వారిలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, నాయకులు ఊటాల రామాంజనేయులు, నేలపూడి సుగంధ కుమార్,జొన్నాడ చిన్ని,పందిరి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న "పూల సజ్జ" పుస్తకావిష్కరణ



**పొద్దుటూరు,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పెద్దకడబూర్ మండల పరిధిలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబదహళ్ లో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు డా.గద్వాల సోమన్న 67వ పుస్తకం "పూల సజ్జ" పుస్తకావిష్కరణ పుట్టపర్తి నారాయణాచార్యులు శాఖా గ్రంథాలయం,ప్రొద్దుటూరులో ఘనంగా జరిగింది.చదువుల సాహిత్య కళావేదిక మరియు బాలసాహిత్య, సాంస్కృతిక సేవా సమితి,ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె.చదువులబాబు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లి షరీఫ్,ముఖ్య అతిథి దాదా హయత్,విశిష్ట అతిథులు జింక సుబ్రమణ్యం,డా.తువ్వా వెంకటయ్య,ఆత్మీయ అతిథి మహమ్మద్ బాషా,నట భూషణ బిరుదు గ్రహీతలు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి శీను మరియు కంభం పాములేటి చేతుల మీద ఆవిష్కరించారు.అనంతరం అనతి కాల పరిధిలో 67 పుస్తకాలు రచించిన గద్వాల సోమన్నకు సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహిత్య,సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు టి.వి.రెడ్డి గారు,ఉపాధ్యా మిత్రులు,సాహిత్యవేత్తలు,పాత్రికేయ మిత్రులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. సన్మాన గ్రహీత, కృతికర్త గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## పుట్టినరోజు కానుక.. పచ్చని మొక్క..

● రాణా వెల్ఫేర్ సొసైటీ వినూత్న సంకల్పం




**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణకు ఒక కొత్త అర్థం చెబుతోంది రాణా వెల్ఫేర్ సొసైటీ. అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ స్ఫూర్తితో, ఈ సంస్థ సభ్యులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక అందమైన ఆనవాయితీగా మార్చుకున్నారు. తమ వారి పుట్టినరోజులను కేవలం వేడుకలతోనే కాకుండా, పచ్చని మొక్కలను నాటి ప్రకృతికి కానుక ఇచ్చే సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలి. ఇది మన భవిష్యత్తు తరాల కోసం మనం చేసే గొప్ప పని అని సుంకర సాంబశివ రాయల్ ఉద్ఘాటించారు. వారి సొసైటీ ఇప్పటివరకు ఏకంగా 700 మొక్కలను నాటడం లేదా ప్రజలకు పంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. తాజాగా, రాణా వెల్ఫేర్ సొసైటీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్ పుట్టినరోజును పురస్కరించుకుని కానుమోలు గ్రామంలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సుంకర ప్రణవ్ నాయుడు, పీవీ సురేష్ మరియు పలువురు ఇతర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుట్టినరోజు వేడుకలంటే కేవలం కేకులు కట్ చేయడం, పార్టీలు చేసుకోవడం మాత్రమే కాదు.. ఇలా పచ్చని మొక్కలు నాటి, పర్యావరణానికి తమ వంతు సహాయం చేయడం నిజంగా అభినందించదగ్గ విషయం. రాణా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న ఈ మంచి పని అందరికీ స్ఫూర్తిదాయకం అనడంలో సందేహం లేదు. ఈ వినూత్న ఆలోచనతో, రాబోయే రోజుల్లో మరిన్ని పుట్టినరోజులు పచ్చదనంతో కళకళలాడతాయని ఆశిద్దాం.

## హైదరాబాద్‌లో ఈదురు గాలులతో వర్షం



**హైదరాబాద్,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో వర్షం కురిసింది. బేగంబజార్, కోఠి, బషీర్ బాగ్, నాంపల్లి, లక్డీకపూల్, ట్యాంక్ బండ్, అమీర్‌పేట్, ఖైరతాబాద్, ప్యాట్నీ, మారేడుపల్లి ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఇప్పటికే ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోండి...

● స్టాక్ యార్డ్‌ల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు సిద్ధం చేయాలి.. ● ఇసుక సరఫరాలో అలసత్వం వహించే ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్‌లో పెడతాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్‌లలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను సిద్ధం చేసి, ఇసుక కొరతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక సరఫరా నిల్వలపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ ప్రజలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి రాజధాని పనులు వేగవంతం కావడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రానున్న వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా స్టాక్ యార్డుల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆలూరుపాడు, ఏటూరు, కంచెల్ల, కీసర, ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న స్టాక్ యార్డుల్లో నిర్దేశించిన ఇసుక నిల్వలను ఉంచేలా అధికారులు ఇసుక సరఫరా ఏజెన్సీలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న మే 31వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఇసుక నిల్వలు ఉంచాలన్నారు. ఇందుకు గాను ప్రతి రోజు 200లకు పైగా లారీలు ఇసుకను స్టాక్ పాయింట్‌లకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఆలూరుపాడు స్టాక్ పాయింట్ వద్ద 50 వేల మెట్రిక్ టన్నులు నిల్వలకు గాను ప్రతి రోజు 15 లారీలు, ఏటూరు స్టాక్ పాయింట్ వద్ద 30 వేల మెట్రిక్ టన్నులు నిల్వలకు గాను ప్రతి రోజు 10 లారీలు, కంచెల్ల స్టాక్ పాయింట్ వద్ద 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 20 లారీలు, కీసర స్టాక్ పాయింట్ వద్ద 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 80 లారీలు, ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ స్టాక్ పాయింట్ వద్ద 4 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 90 లారీలు ఇసుకను సరఫరా చేసేలా కేటాయించిన ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్టాక్ పాయింట్ వద్ద ఇసుక నిల్వలను పర్యవేక్షక అధికారులైన సంబంధిత తహశీల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షించి నివేదిక సమర్పించాలన్నారు. ఇసుక సరఫరాను సమన్వయం చేసేందుకు అవసరమైతే అదనపు టెక్నికల్ అసిస్టెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రావిరాల, మల్కాపురం, ఏటూరు, మున్నలూరు, సైదాపురం, గని ఆత్కూరు, దాములూరు ప్రాంతాలలో మరో 7 ఇసుక రీచ్‌లను గుర్తించడం జరిగిందని ఆయా రీచ్‌లలో ఇసుకను సేకరించేలా పర్యావరణ అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపాలని మైనింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. స్టాక్ యార్డ్‌లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు అన్‌లైన్‌లో ఉంచాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్లలో ఎటువంటి అనధికార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారికైనా ఉపేక్షించేది లేదన్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షం కారణంగా జగ్గయ్యపేట ప్రాంతంలో రైతుల భూములలో వరద నీరు ప్రవేశించడం వలన ఇసుక మేటలు వేయడం జరిగిందని, ఇసుక మేటలను తొలగించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలని నందిగామ రెవెన్యూ అధికారి యం. బాలకృష్ణను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వీరస్వామి, ఆర్ఐ కె.శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కె. ఖ్యాతి, ఎం.బాబురావులు, నందిగామ ఆర్‌డివో కె.బాలకృష్ణ, వత్సవాయి, చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం తహశీల్దార్లు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ..



**చల్లపల్లి: అవనిగడ్డ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** చల్లపల్లిలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవనరామ్ నూతన విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం సోమవారం జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, టీడీపీ ముఖ్య నాయకులు సజ్జా చలపతి రావు విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. బాబూ జగ్జీవనరామ్ నూతన విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు ముప్పనేని రవి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ విజయ రాధిక, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), మాజీ ఎంపీటీసీ సభ్యులు కొడాలి మురళి, వైస్ ఎంపీపీ పిట్టి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీషోరీ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నీటి సంఘం అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, మత్స్యకార సమాఖ్య రాష్ట్ర నాయకులు లకనం నాగాంజనేయులు, టీడీపీ, జనసేన నాయకులు అడపా రాంబాబు, పరుచూరి కమలాకరరావు, రావెళ్ల విజయ్ కుమార్, లింగం బాబూరావు, మడమల రంజిత్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి బసవ, నాయకులు కొడాలి ఏలీయా, కొక్కిలిగడ్డ నవీన్, కొల్లూరి కృష్ణ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.సిఐ కె.ఈశ్వరరావు , ఎస్ఐ సుబ్రహ్మణ్యం, హెచ్ సి పాండురంగారావులు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు న్యాయం చెయ్యాలి



**గన్నవరం, ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** డ్రాక్రా సంఘాల విషయాల్లోకి పార్టీ నాయకులు జోక్యం చేసుకొని మమ్మల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తమకు న్యాయం చేయాలని గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన డ్రాక్రా సంఘాల బుక్ కీపర్లు, డ్వాక్రా సంఘాల సభ్యులు కోరుతున్నారు.ఇటీవల కొన్ని నెలల క్రితం గన్నవరం ఎపియం గా వచ్చిన అధికారి సాంబశివరావు, గ్రామంలో ఉన్న కొందరు పార్టీ నాయకులతో కుమ్మక్కై సభ్యుల అనుమతి, ఎటువంటి అంగీకారం లేకుండా ఆయనే స్వయంగా ప్రస్తుతం ఉన్న బుక్ కీపర్లను తొలగించి ఇష్టానుసారంగా ఎపియం కు నచ్చిన వారిని బుక్ కీపర్లు పెడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముస్తాబాద్ గ్రామాల్లో ఉన్న (వివో ప్రెసిడెంట్)పర్వతనేని రమామణి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాలడుగు మల్లిఖార్జునరావు,బోడపాటి రవి,అనే వాళ్ళ చెప్పు చేతల్లో ఎపియం నడుచుకుంటున్నాడని చెబుతున్నారు, పర్వతనేని రామామణి(వివో ప్రెసిడెంట్)అనే వ్యక్తి మా పార్టీ, మా కులం అంటూ మాపై దౌర్జన్యం చేస్తూ,బుక్ కీపర్లకు,సభ్యులకు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన విషయాలకు సహకరించడం లేదన్నారు.తమ బుక్ కీపర్లు మాకేం అన్యాయం చేశారని, ఎందుకు తొలగిస్తున్నారని,మాకు సమాధానం చెప్పి వెళ్లాలని డ్వాక్రా మహిళలు కొన్ని రోజుల క్రితం ఎపియం సాంబశివరావును ముస్తాబాద్ లో నిలదీశామన్నారు.. రాయనపాటి జ్యోతి 74 గ్రూపులు,జంగం వాణి 32 గ్రూపులకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా పని చేస్తున్నారని వారినే ఉంచాలని మేము వాళ్ళని ప్రశ్నించగా మీ చేతనైంది చేసుకోండి,మీ వలన ఎం కాదని పర్వతనేని రమామణి,ఎపియం సాంబశివరావు వారితో పాటు మల్లిఖార్జునరావు,రవి,లు తమ పై దురుసుగా ప్రవర్తిస్తూ,మహిళలు అనే గౌరవం లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తమ యందు దయఉంచి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అదేవిధంగా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చెయ్యాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు.

**ఎపియం సాంబశివరావు ను బదిలీ చెయ్యాలి..** రాజకీయ పార్టీల నాయకులకు వత్తాసు పలుకుతూ తమని నిత్యం ఇబ్బందులకు గురి చేస్తూ,మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,డ్వాక్రా నుండి ఎటువంటి లబ్ది చేరకుండా అడ్డుపడుతున్న ఎపియం సాంబశివరావుపై చర్యలు తీసుకోవాలని, గన్నవరం నుండి బదిలీ చేయాలని డ్వాక్రా మహిళలు డిమాండ్ చేశారు..

## పెడనలో ఈ నెల 20న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు!



**పెడన,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో పెడనలో ఈ నెల 20న ఆదివారం స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం (కళ్యాణ మండపము) నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వధూవరులు సద్వినియోగం చేసుకోవాలని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు పిలుపునిచ్చారు డా. కొల్లూరి.ఈ కార్యక్రమంలో పాల్గొను ఆర్యవైశ్య వధూవరులు తమ బయోడేటా ప్రొఫైల్ ను 19వ తారీకు లోపు స్వయంగా లేదా వాట్సాప్ ద్వారా పంపించవలెను అని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదని ఆంధ్రప్రదేశ్ లోని ఏ ప్రాంతం వారైనా ఆర్యవైశ్య వధూవరులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని డా. కొల్లూరి తెలియజేశారు.

## 17న కాకినాడలో పాఠశాలల మెగా వార్షికోత్సవం



**కాకినాడ, ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఆంక్షలకు అనుగుణంగా కాకినాడ అర్బన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఎంఈవో సీహెచ్ రవి తెలిపారు. కాకినాడ అర్బన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ గురువారం సాయంత్రం మెగా వార్షికోత్సవం ఆనందభారతి సమీపంలోని రాజీవ్‌గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ,రూరల్ ఎమ్మెల్యేలు కొండబాబు, నానాజీతోపాటు జిల్లాకలెక్టర్, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలతో మండల విద్యాశాఖాధికారి 1 కేవీవీ నత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి 2 చెవ్వూరి రవి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది, తల్లిదండ్రులు కృషిచేయాలని కోరారు.

## అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మండలంలోని 22 ప్రభుత్వ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్దిదారులకు చేరే విధంగా చూడాలని వేసవికాలం కావున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ అధికారులను కోరారు, సమస్యలు పరిష్కరించేందుకు తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో డిసి చైర్మన్ పోతన స్వామి వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు ,

## సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ ముందుంటుంది

**మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి**



**నందిగామ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును పురపాలక సంఘ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సందర్శించారు. మంగళవారం వేదాన్ష్ పాలి క్లినిక్ ( శ్రీ భవాని హాస్పిటల్ వారి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల వైద్య సేవలను అందిస్తున్నారని కృష్ణకుమారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసు వెంకట నాగేశ్వరావు,క్యాంపు చైర్మన్ మారం అమరయ్య,చవట నాగేశ్వరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వైద్యాధికారులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవం



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు సి.డి.పి.వో లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు ఏ. సి.డి పి.ఓ నాగమణి సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు. లోని 6,12 అంగన్వాడి కేంద్రాలలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం మంగళవారం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు పోషణ ట్రాకర్ ఆప్ లో కుటుంబాలు తమకు తామే నమోదు చేసుకునే విధంగా వివరించడం జరిగింది. ఏ.సి.డి పి.ఓ, నాగమణి మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలకు, వెయ్యి రోజుల సంరక్షణ గురించి పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కేలు, ఏఎన్ఎంలు,ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో "ప్రజా దర్బార్ " అనే కార్యాక్రమాన్నీ బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు పెనుగంచిప్రోలు లోని జమ్మిశెట్టు రామాలయం వద్ద "ప్రజా దర్బార్ " కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షతన పెనుగంచిప్రోలు లో బుధవారం ఉదయం 10-00 గంటల నుంచి మధ్యాహ్నం 1- 00 గంటల వరకు జమ్మి చెట్టు రామాలయం నందుబీ "ప్రజా దర్బార్ "నిర్వహించబడును. కావున ఈ ప్రజా దర్బార్ కు పెనుగంచిప్రోలు గ్రామ ప్రజల నుంచి వివిధ డిపార్ట్మెంట్స్ నుంచి పరిష్కరించవలసిన సమస్యలకు సంబంధించిన అర్జీలను పెనుగంచిప్రోలు గ్రామ ప్రజల నుంచి మన జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య స్వీకరించేదరని పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య మీడియా మిత్రులకు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి జనసేన బిజెపి నాయకులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఆర్డిఓ మాధురి



**విస్సన్నపేట,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** తిరువూరు బస్టాండ్ సెంటర్ లో ఆర్డీవో మాధురి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండు వేసవిలో దప్పిక తీర్చే లక్ష్యంగా చల్లని సురక్షిత త్రాగునీరు అందించటం జరుగుతోందన్నారు.

# భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ గారిని కాపాడుకుందాం...

**జై బాపు జై భీం జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తాం...**
**టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,**






**కీసర, దమ్మాయిగూడ, ఏప్రిల్ 15:(వార్తా ప్రభ)** ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామ రావు, ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప కాలనీ లో జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శోభ రాణి,దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి,కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామిడి విజయ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు ,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా గుండె గణేష్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలు

**ప్రజలకు ఆరోగ్యాన్ని కలిగించే ఉచిత చల్లని చెరుకు రసం కేంద్రం ప్రారంభం**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ):** ఎండలో అల్లాడుతున్న ప్రజలుకు చల్లధనం కోసం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ బస్టాండ్ వద్ద ఉచిత చెరుకు రసం కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు చెరుకు రసం పంపిణి చేశారు. ప్రజలకు ఎండవేడిమి నుండి ఉపషమనం లభించడం కోసం మంగళవారం మియాపూర్ డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి చెరుకు రసం పంపిణీ చేస్తున్నట్లు,.సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి తో ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఇక ముందు ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చెపడుతామన్నారు .అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు.ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి చెరుకు రసం ఆరోగ్యానికి ఎంతో మంచిదనీ,ప్రజల ముఖాల్లో చిరునవ్వును చూద్దాం.ఇదే నిజమైన "మానవ సేవ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ శివారెడ్డి,జే.శ్రీను,రాము,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు..

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 15 (వార్తాప్రభ):** సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయా ల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు.. ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే .. తక్కువ పడినా కూడా ఇబ్బందే.. ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ మరియు వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు మూడున్నర రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని తెలిపారు.

# అనురాగ్ లో ఘనంగా విషు"వేడుకలు"







**హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** "అనురాగ్" మానసిక దివ్యాంగుల పాఠశాల నందు మళయాళీయుల నూతన సంవత్సర పండుగ అయిన "విషు" ను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మొదట అనురాగ్ చైర్మెన్ డా.రామ్ మరియు డైరెక్టర్ బిందు జ్యోతి ప్రజ్వలన కావించి ప్రార్థన గీతముతో ప్రారంభించారు. ఈ సందర్భముగా ఉపాధ్యాయులు ఈ పండుగకు ప్రతీతి అయిన "విషు" కన్యను అందరికి శుభాలను కలగాలని ఆకాంక్షిస్తూ పూలు, పండ్లు, కూరగాయలు, ఆభరణాలు మరియు చిల్లర నాణాలు, అద్దం మరియు నూతన వస్త్రములను ఏర్పాటు చేసి, శ్రీ కృష్ణుని పూల మాలలతో అలంకరించి విసు కన్యను అందరూ తిలకించడము కొరకు ఏర్పాటు చేసినారు. శ్రీమతి బిందు అందరికి శుభాకాంక్షలను తెలిపి ఉపాధ్యాయులకు, సిబ్బంది కి విషు సందర్భముగా కయి నీట మును అందచేశారు.పండుగ విశిష్టతను గురించి టీచర్ ప్రసన్న వివరించారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా విద్యార్థులు విషును గురించి దృశ్యరూపకమును, గ్రూప్ డాన్స్ మరియు సోలో డాన్స్ లను ప్రదర్శించారు. దృశ్య రూపకం ప్రసన్న టీచర్ ఆధ్వర్యంలో రూప కల్పన చేసి ప్రదర్శించడమైనది. అనంతరము సాంప్రదాయ మయిన అరటి ఆకులలో సుమారు 18 రకాలు పోషక విలువలు కలిగిన శాఖాహార భోజనమును పిల్లలకి, తల్లిదండ్రులకి, కేర్ టెకెర్స్ కి వడ్డించారు. ఈ కార్యక్రమములో డా. ఎన్ . శశి కుమారి మరియు రేఖ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**పేట్ బషీరాబాద్ ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎనిమిది డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....జంట సర్కిళ్ల పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేపట్టేందుకు సర్కిల్ కు 7 కోట్ల రూపాయల చొప్పున దాదాపు 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆయన అధికారులకు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని తెలియజేశారు. అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తిచేసి సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని తద్వారా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలిపేందుకు అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పనిచేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ ఈఈ లు లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, శిరీష, రూపా దేవి, ఏఈలు కళ్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటిఎద్దడి కలగకుండా సత్వర చర్యలు చేపట్టాలి

**- బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**పేట్ బషీరాబాద్ ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం జలమండలి అధికారులతో మంగళవారం సమావేశమై జంట సర్కిళ్ల పరిధిలోని వివిధ కాలనీలలో మంచినీటి సరఫరా, నీటి లభ్యత, భూగర్భ డ్రైనేజీ పనులు, నూతన పైప్ లైన్ల నిర్మాణము వంటి వాటిపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... వేసవిలో జంట సర్కిల్ ల పరిధిలో నేటి సరఫరా, నీటి లభ్యత ను దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా వేసవి చర్యలు చేపట్టాలని, అదేవిధంగా రానున్న వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ , వరద నీటి కాలువ, మంజీరా పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు రాజేష్, శ్రీకాంత్, రవీందర్ నాయక్, మేనేజర్లు రవి, శివ ప్రసాద్, మహేష్, ఈశ్వరయ్య, రోహిణి, ఝాన్సీ, రమ్య భారతి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# క్రియేటివ్ హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో ఉన్న క్రియేటివ్ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథి గా డాక్టర్ రమ్య కీర్తి,క్రియేటివ్ హైస్కూల్ కరస్పాండెంట్ షబ్బీర్, లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రమ్య కీర్తి మాట్లాడుతూ క్రియేటివ్ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనియమని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల వల్ల విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తియడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. చిన్నారుల ప్రతిభకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అకట్టుకున్నాయి. చిన్నారుల అట పాటలు అలరించాయి. గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయం

**-కంది శ్రీనివాస రెడ్డి**

**పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో ర్యాలీలు**

**ఆదిలాబాద్ ఏప్రిల్ 15 (వార్తాప్రభ):** భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జైబాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భగా మావల మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.స్థానిక శ్రేణులు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.డప్పు దరువేస్తూ కంది శ్రీనివాస రెడ్డి శ్రేణుల్లో జోష్ నింపారు.పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు.అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు ,కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్లు తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# నీతివంతమైన జీవన విధానంకు యేసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం.

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని బీకేఎం చర్చ్ వారి బీకేఎం బైబిల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బైబిల్ కాలేజీ ముఖ్య ఉద్దేశం శిక్షణ ఇవ్వడానికి మరియు సన్నద్ధం చేయడానికి క్రీస్తు లాంటి నాయకులు అవసరమని అన్నారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ అనుసరించి నీతివంతమైన జీవితాన్ని కొనసాగించాలని, అదేవిధంగా ఆయన సూచించిన క్రీస్తుబోధనలు అనుసరిస్తూ ఉండాలని అన్నారు.ఏసుక్రీస్తు చల్లని దయ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీకేఎం చర్చ్ పాపిరెడ్డి నగర్ పాస్టర్ డానియల్, పాస్టర్ అమ్మ ,ఇమ్మానుయేల్, ఏసుపాదం,శ్యామ్ బాబు,తదితర పాస్టర్లు,తదితరులు పాల్గొన్నారు

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలకం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 – గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం ఎంతో కీలమన్నారు. అనంతరం కాలనీలో నెలకొని ఉన్న దోమల బెడద, రోడ్లపై మురుగునీటి ప్రవాహం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కె. సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సందీప్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, కోశాధికారి రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పి.వేణు, మాధవ చారి, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాసోహం నాగేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,



**కీసర, నాగారం, ఏప్రిల్ 15:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపల్ ఓల్డ్ విలేజ్ కి చెందిన దాసోహం నాగేష్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దాసోహం నాగేష్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోహం నర్సింగ్, మాజీ వార్డ్ మెంబర్ ముక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి రామిరెడ్డి, సతీష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**నిర్మల్, ఏప్రిల్ 15:(వార్తా ప్రభ)** ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ పంతం.. మేజర్ ఓటు బ్యాంకు కొలాప్స్..!

రాజకీయాల్లో పంతం పనికిరాదు. అవకాశం.. అవసరం.. రెండు పట్టాలపైనే నాయకులు అయినా.. పార్టీలై నా పరుగులు పెట్టాలి. అప్పుడే విజయం దక్కించుకునే అవకాశం ఉంటుంది. అలా కాదని పంతానికి పోతే.. ఉన్న ఓటు బ్యాంకు.. అభిమానించే సామాజిక వర్గాలు కూడా పక్కకు తప్పుకొనే పరిస్థితి ఏర్పడు తుంది. ఇప్పుడు వైసీపీ విషయంలోనూ అచ్చం ఇదే జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం విషయంలో జగన్ చేస్తున్న వ్యవహారం.. చర్చకు దారితీసింది.రాష్ట్రంలో ఎంత ఎక్కువగా ఉన్నారని అనుకున్నా.. ముస్లిం మైనారిటీ ఓటు బ్యాంకు కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమైంది. పైగా 12-15 శాతానికి మధ్యే ఉందన్న లెక్క కూడా ఉంది. ఇక, మెజారిటీ ఓటు బ్యాంకుగా.. హిందూ సమాజం ఉంది. ఇది 80 శాతానికిపైగా ఓటు బ్యాంకు ఉంది. అందుకే.. ఇతర పార్టీలు.. ఈ విషయంలో ఆచి తూచి అడుగులు వేస్తున్నాయి. తెగే దాకా లాగే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. అలాగని మైనారిటీ వర్గాలను నొప్పించడం కూడా లేదు.వారికి ఇచ్చే ప్రాధాన్యం ఇస్తూనే తెగే దాకా లాగకుండా.. ప్రయత్నాలు చేస్తున్నారు. వక్ఫ్‌ను వ్యతిరేకిస్తున్నా.. అనుకూలిస్తున్నా.. మైనారిటీ సమాజాన్ని దూరం చేసుకోకుండా.. జాగ్రత్తలు పాటిస్తున్న తీరు కళ్లకు కడుతోంది. అందుకే.. ఎవరినీ నొప్పించకుండా.. రాష్ట్ర స్థాయిలో మైనారిటీ వర్గాలకు ఏం చేయగలరో అది చేసేందుకు ఇతర పార్టీలు సిద్ధమయ్యాయి. అయితే.. ఈ విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరు.. మెజారిటీ ఓటు బ్యాంకు ప్రభావితమయ్యే పరిస్థితి నెలకొందన్న చర్చ సాగుతోంది.తాజాగా వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. వైసీపీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసినట్టు ఆ పార్టీ ప్రకటించింది. మైనారిటీలకు అన్యాయం జరుగుతుంటే.. చూస్తూ ఊరుకోబోమని కూడా స్పష్టం చేసింది. ఇది మంచిదే కావొచ్చు. మైనారిటీలను తనవైపు తిప్పుకోనే ప్రయత్నం కూడా కావొచ్చు. కానీ, ఇదే సమయంలో మెజారిటీ ఓటు బ్యాంకు, ఓటర్లు.. ఈ విషయంలో వైసీపీ మైనారిటీ పార్టీగా ప్రచారం చేస్తేనో.. లేక భావిస్తేనే అప్పుడు ఏం చేస్తారన్నది ప్రశ్న. సో.. ఏది కూడా.. తెగేదాకా.. లాగడం సరికాదు. అలా కాకుండా.. ప్రత్యేక హోదా వంటి కీలక అంశాలపై జగన్ పోరాటం చేస్తే.. అప్పుడు అన్ని వర్గాలు ఆయన వెంటే ఉండే అవకాశం ఉంటుంది.

## తక్కువ ఎత్తు బరువు అనారోగ్య సూచికలు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 15(వార్తా ప్రభ ప్రతినిధి):**పిల్లలు తక్కువ ఎత్తు బరువు తక్కువగా ఉంటే అవి అనారోగ్య సూచకలుగా భావించాలని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ మాధవి తెలిపారు.ఇబ్రహీంపట్నం సెక్టార్ గాజులపేట గ్రామంలో పోషకాహార పక్షోత్సవలో భాగంగా మంగళవారం వెయ్యి రోజుల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లల బరువులు ఎత్తులు గురించి తల్లులకు వివరించారు. ఎవరైనా పిల్లలు తక్కువ బరువు ఎత్తుతో ఉంటే వాళ్ళు అనారోగ్యానికి త్వరగా గురవుతారని, తక్కువ బరువున్న పిల్లలకు ఎన్నార్ సి కి పంపించాలని, డిపార్ట్మెంట్ పోషణ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారులు వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పిల్లల్లో స్థూలకాయము వలన పిల్లలకు పని మీద శ్రద్ధ, ఎక్కువ అలసట ఉంటాయి అలాంటి పిల్లలకు శారీరకంగా ఆటల ద్వారా ఉల్లాసం కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బుల్లెమ్మ,హెల్పర్ బుజ్జమ్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):**మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఏపీ కాస్ కొనసాగించాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికుల లో రిటైర్డ్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలని,రిటైర్డ్ అయిన స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగం కల్పించాలని, కార్మికులందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ అధ్యక్షులు బి.అప్పారావు, కార్యదర్శి జి.సురేష్ , ఉపాధ్యక్షులు దేవుళ్ళు,రమణ, సూరి బాబు, సహాయ కార్యదర్శిలు కృష్ణ, నవీన్, లక్ష్మణ రావు,రాజు కార్మికులు పాల్గొన్నారు.




## శీతల పానీయాలు, కోకో కోలా, కూల్ డ్రింక్ లను నిషేధించాలి

### ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు డిమాండ్ చేశారు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో దాసరి భవన్ ఏఐవైఎఫ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లంకా గోవిందరాజులు మాట్లాడుతూ... "శీతల పానీయాలు, కోకో కోలాలు, కూల్ డ్రింకులు వద్దు - కొబ్బరి బొండాలు, పళ్ళ రసాలు, మజ్జిగ ముద్దు." అంటూ ప్రజాహిత సందేశం నగర ప్రజలకు ఇచ్చారు.వేసవికాలం సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శీతల పానీయాలు, కూల్ డ్రింకులు, కోకో కోలాలు తాగడం వల్ల జరిగే నష్టాలు వివరించారు.గర్భిణీ స్త్రీలు ఖాళీ కడుపుతో 7అప్ తాగితే పిండం కరిగిపోతుంది. కొత్తగా పెళ్లయిన వారు బిర్యానీ తిని త్వరగా జీర్ణం కావడం కోసం కూల్ డ్రింక్ తాగితే ఎంత మందికి సంతానం లేకుండా పోతున్నారో ఎవరికైనా తెలుసా ?కోక్, థంప్స్ అప్, 7అప్, పెప్సీలు వల్ల కిడ్నీలు ఫెయిల్ అవుతున్న సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుందని, ఇటీవల కాలంలోనే (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) విడుదల చేసినటువంటి శీతల పానీయాల్లో, పురుగుల మందు శాతం ఎంత ? థంప్స్ అప్ 7.2%, కోక్ 9.4%, 7అప్ 12.5%, మిరిండా 20.5%, పెప్సీ 10.9%, ఫాంటా 29.1%, స్ప్రైట్ 5.3%, ఫ్రూటీ 24.5%, మాజా 19.3%. అంటూ వివరించారు. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదాయం తప్ప ప్రజల ఆరోగ్యాలు పట్టవా అంటూ ప్రశ్నిస్తున్న ఏఐవైఎఫ్ తరుపున లంకా గోవింద రాజులు ధ్వజమెత్తారు.మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి అంటూ ప్రజల్ని మేల్కొలిపే కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తారీఖున విజయవాడలోని లెనిన్ సెంటర్లో ఉదయం 10 గంటలకు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమము ఉంటుందని తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఐ.ఆంజనేయులు, గాడి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దివంగత సుబ్బరాజు సేవలు శ్లాఘనీయం

### నగరాభివృద్ధికి విశేష కృషి చేసిన సుబ్బరాజు సుబ్బరాజు నాలుగో వర్ధంతి కార్యక్రమంలో లిజి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో కార్పొరేటర్ గా, డెప్యూటీ మేయర్ గా, ఫ్లోర్ లీడర్ గా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, సీపీఐ నగర కార్యదర్శిగా కాకర్లపూడి సుబ్బరాజు విజయవాడ నగర అభివృద్ధికి చేసిక కృషి శ్లాఘనీయమని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు కొనియాడారు.సీపీఐ నగర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వన్ టౌన్ లెనిన్ భవన్ లో నిర్వహించారు. సుబ్బరాజు చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కొండ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, ఇళ్ల పట్టాలు ఇప్పించడంలో సుబ్బరాజు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ముఖ్యంగా సింగ్ నగర్, పాయకాపురం, నూజివీడు రహదారి ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన సింగ్ నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఎమ్మెల్యేగా సుబ్బరాజు, నాటి మేయర్ టి.వెంకటేశ్వరరావు కృషి వల్లే సాధ్యమైందని చెప్పారు. నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను పెంచినా నగర ప్రజలపై భారం పడుతుందని, ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయబోమని కార్పొరేషన్ తిప్పి పంపడంలోనూ సుబ్బరాజు కీలక భూమిక పోషించారని తెలిపారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శిగా నగరంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేనిసేవలు అందించారని గుర్తు చేశారు. నగర అభివృద్ధికి, కమ్యూనిస్టు పార్టీకి సుబ్బరాజు లేని లోటు తీరనిదని అన్నారు. సుబ్బరాజు సేవలను స్ఫూర్తిగా తీసుకుని పేదల సమస్యల పరిష్కారం కోసం, విజయవాడ నగర సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తామని జి.కోటేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శిలు నక్క వీరభద్ర రావు అధ్యక్షత వహించగా,లంక దుర్గారావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ,తాడి పైడయ్య,కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డి వి రమణ బాబు,సంగుల పేరయ్య,సింగరాజు సాంబశివరావు,కంచర్ల నాగేశ్వరరావు, బుద్దే రాజా,కొడాలి ఆనందరావు,ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, డివిజన్ పార్టీ కార్యదర్శులు కరోతి వెంకటేశ్వరరావు,బోరా రామకృష్ణ, రాచకుల సాంబశివరావు,కె. కృష్ణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు, వియ్యపు నాగేశ్వరావు, బెవర శ్రీను,రాయన గురునాథం, శ్రీరామచంద్రమూర్తి, సిహెచ్ మారుతీ రావు, చీరల రామస్వామి, ఆంజనేయులు,ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు, ఎస్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షిక దినోత్సవం

### ముఖ్యఅతిథిగా జిజిహెచ్ సూపర్డెంట్ ఆశాలత




**మచిలీపట్నం ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షిక దినోత్సవంను లక్ష్మీ టాకీస్ సెంటర్ లోని ఎన్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్ ఆశాలత, పీడియాట్రిక్ వైద్యురాలు గౌరీ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు కొన్ని సినిమా పాటలకు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఎల్కేజీ విద్యార్థి లితీష్ రాజ్ డాన్స్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల సంస్థల డీన్ శ్రీకాంత్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయులు శాంత కుమారి,ప్రసన్న,ఉమ, పాఠశాల సూపర్వైజర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27వ తేదీన విజయవాడలో జరిగే ఆశ వర్కర్ల రాష్ట్ర సెమినార్ ను జయప్రదం చేయండి.

### ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల పిలుపు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఆశా వర్కర్ల వెస్ట్ సిటీ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక విజయవాడ వెస్ట్ సిటీ సిఐటియు కార్యాలయంలో,టి.హవేలీ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమలా మాట్లాడుతూ, పార్లమెంటు సమావేశాలు సందర్భంగా పార్లమెంట్లో, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, జేపీ నడ్డా ప్రకటించిన ఆశ వర్కర్ల వేతనాలు పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 12వ తేదీన ఢిల్లీలో జరిగిన ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్ల సమైక్య జాతీయ సెమినార్ కోసం ఈనెల 27వ తేదీన ఉదయం విజయవాడ బందర్ రోడ్డు, రాఘవయ్య పార్క్ ఎదురుగా గల బాలోత్సవ భవన్ లో రాష్ట్ర సెమినార్ జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సెమినార్ కి, సిఐటియు జాతీయ అధ్యక్షులు, కె. హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగిస్తారని ఆమె తెలియజేశారు.ఈ రాష్ట్ర సెమినార్ కి విజయవాడ నగరంలో ఉన్న ఆశ వర్కర్లు అందరూ, మరియు జిల్లాలో వివిధ పి హెచ్ సీ ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో "ఆశ వర్కర్లు సాధించిన విజయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు " అనే అంశంపై మరియు ఇతర కీలక సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందిస్తారని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆమె వివరించారు. ఆశ వర్కర్లు ఎదుర్కొనే సమస్యలపై జాతీయ/ రాష్ట్ర స్థాయిలో తమ పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.సిఐటియు వెస్ట్ సిటీ కార్యదర్శి ఈ.వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ, ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన 62 సంవత్సరాల వయోపరిమితి, మెటర్నిటీ లీవులు గ్రాట్యుటీ జీవోలను వెంటనే విడుదల చేయాలని, మరియు యూనియన్ తో చర్చల సందర్భంగా ఇచ్చిన రాతపూర్వక హామీలను కూడా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆశ వర్కర్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వేతనాలు పెంచుతామని తన మేనిఫెస్టోలో పెట్టిన విషయం మర్చిపోవద్దు అని,దాని ప్రకారం వేతనాలు పెంపు దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు .అలాగే ప్రపంచ కార్మిక వర్గ దినోత్సవం మేడే సందర్భంగా జరిగే ,జెండా ఆవిష్కరణలు మరియు మేడే సాంస్కృతిక ,సేవా కార్యక్రమాల్లో కూడా ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయవాడ వెస్ట్ సిటీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ .హేమ, ఎన్ మస్తానమ్మ, ఏ కుమారి, ఎన్ వరలక్ష్మి, ఎస్ .డి గౌసియా కె.అరుణ, వి .సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అప్కాస్ రద్దు వద్దు.. పర్మనెంట్ ముద్దు



**పుట్టపర్తి: ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**అప్కాస్ రద్దు వద్దు పర్మనెంట్ ముద్దు అని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణ కేంద్రంలో మునిసిపల్ కార్యాలయం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్, సీఐటీయు యూనియన్ నాయకులు నరసింహులు, నాగార్జున, రామయ్య, గోవింద్, పెద్దన్న, పుడా నాగరాజు, సద్దాం, సరోజమ్మ, నారాయణమ్మ, అనిత, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారి భక్తులకు సకల చౌకర్యాలు ఏర్పాటు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీ లాద్రిపై భక్తులకు ఈ వేసవిలో సకల చౌకర్యాలు ఏర్పాటుకు ఆలయ అధికారులు శ్రీకారం చుట్టారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వివిధ సదుపాయాల కల్పనకు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తగిన చర్యలు తీసుకున్నారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తులు సంతృప్తి గా వెళ్లే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఇటీవల క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించిన కార్యనిర్వాహణాధికారి, ఘాట్ రోడ్ ఓం టర్నింగ్ వద్ద గల బస్ స్టాప్ పరధి పెంచుతూ, షెడ్ వేసి, భక్తులు ఎండ బారిన పడకుండా చూడాలని,భక్తులు కూర్చోవటానికి వీలుగా బస్ స్టాప్ లో సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేయాలని, కేశ ఖండనశాల ముందు టికెట్ క్యూ వద్ద భక్తులకు నీడ కల్పించే విధంగా షెడ్ వేయాలని ఆదేశించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదేశాలాననుసరించి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు ఓం టర్నింగ్ వద్ద బస్ స్టాప్ పరధి పెంచి, షెడ్ వేసి నీడ కల్పించారు. దుర్గా ఘాట్ ఎదురు కేశఖండనశాల ముందు భక్తులు ఎండలో ఉండకుండా,షెడ్ ఏర్పాటు చేశారు.ఈ ఏర్పాట్లుపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బెజవాడ రాజారావు హైస్కూలు పూర్వ విద్యార్థుల ప్రగతిశీల ప్రతిభకు అభినందనలు"




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనివిద్యాధరపురం అరవింద వీధి బెజవాడ రాజారావు హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులకు సీనియర్ ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించినందుకు కరస్పాండెంట్ బెజవాడ రాజారావు అభినందనలు తెలియ చేశారు. ఇంటర్లో మంచి మార్కులు రావాలంటే హైస్కూల్లో ఫౌండేషన్ గట్టిగా ఉండాలని, ఐదు, ఆరు సంవత్సరాలు మన స్కూల్లో చదివి గట్టి పునాదులు ఏర్పరచుకుని ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించారని తెలియ చేసి, పాఠశాల ఆవరణలో అసెంబ్లీ సమయంలో విద్యార్థులను అభినందించి బహుమతులను అంద చేశారు. ప్రతిభను చాటిన వారిలో జి. బేబి వైష్ణవి నారాయణ కాలేజి ఎమ్ పి సి 979 /1000, యమ్ లోకేష్ సాగర్ నారాయణ కాలేజి ఎమ్ పి సీ 971 /1000, షేక్ సుహానా ఎస్ ఆర్ కాలేజి ఎమ్ పి సీ 964 /1000 మార్కులు సాధించిన వారిని ప్రత్యేకంగా తమ స్కూలుకు ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్యామ్ ప్రకాష్ , ప్రిన్సిపల్ కె ఎల్ ప్రసన్న మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి అభివృద్ధి సాధించి స్కూలు కి , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు తీసుకురావాలని విద్యార్థులకు శుభాభినందనలు తెలియ చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇంటర్లో మేము అత్యధిక మార్కులు సాధించడానికి కారణం స్కూల్లో చెప్పిన బేసిక్ ఫౌండేషన్ కారణమని బట్టీ పట్టించకుండా డేరివేషన్స్ ద్వారా ఫార్ములా ని రాబట్టి విధానం ద్వారా మంచి మార్కులు సాధించామని తెలియచేశారు.

## శేరవేగంగా బాలికల వసతి గృహ నిర్మాణం

### - వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి



**మచిలీపట్నం ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న బాలికల వసతి గృహం నిర్మాణ పనులు శేరవేగంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనులు ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ శనివారం పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురాలని, ఆ దిశగా పనులు చేపట్టాలని ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశించారు. 14.62 కోట్లతో జి ప్లస్ వన్ భవనం నిర్మిస్తున్నారు. సుమారు మూడు వందల మంది బాలికలకు వసతి సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా భవనానికి రూపకల్పన చేశారు, ఈ మేరకు పనులు చేపట్టారు.

## కనుమ మారెమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే

**మడకశిర:ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** మడకశిర పట్టణంలో భక్తిశ్రద్ధలతో, కన్నులపండుగగా నిర్వహిస్తున్న కనుమ మారెమ్మ జాతరలో మంగళవారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం. ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు తీర్థప్రసాదాలను అందించారు. జాతర నిర్వహాలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ కు "భారతరత్న" ఇవ్వాలి

● బీసీ నేత భేరి రామచంద్రర్ యాదవ్ పర్యవేక్షణలో జరిగిన బిపి మండల్ అవార్డ్స్ ప్రధానోత్సవం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్,బీసీవై అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్, మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ కుమార్, యాదవ్ యాదవ ప్రముఖులు చిన శైలం యాదవ్, మేకల రాములు యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రముఖులు













**హైదరాబాద్, ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**:బీసీ కమిషన్ చైర్మన్ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అవార్డుల మహోత్సవం బిసి ఐక్యవేదిక మరియు జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ పర్యవేక్షణలో వైభవపేతంగా స్థానిక బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగింది.కేంద్రం ప్రభుత్వం బిపి మండల్ బిందెశ్వర్ ప్రసాద్ కి "భారతరత్న" ఇవ్వాలని భేరి రామచందర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా బీపీ మండల్ యొక్క 40 సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలని అన్నారు. పాఠ్యపుస్తకాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు బీపీ మండల్ చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా అందించాలని కోరారు. బీసీలంతా ఏకం కావాలి... మేమెంతో మాకంత... దేశంలో దామాస పద్ధతిన ఫలాలు అందరికీ అందాలన్నారు. గ్రామ గ్రామాన వాడవాడలా బీపీ మండల్ విగ్రహాలు స్థాపించాలనీ, రాబోయేది బీసీల రాజ్యాధికారమని భేరి రామచంద్ర యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.యాదవ రాజ్యాధికార సాధన సమితి అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జ్ఞాపకార్థం అవార్డుల మహోత్సవం ఘనంగా చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా బిందేశ్వర్ ప్రసాద్ మండల్ మనవడు సూరజ్ కుమార్ మండల్ యాదవ్ , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, హైదరాబాద్ బిసి ముఖ్య నాయకులు, కాంటెస్ట్ మెంబర్ అఫ్ పార్లమెంట్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, కాంట్రిస్టెడ్ ఎమ్మెల్యే సూర్యాపేట వట్టి జానయ్య ,అంబర్ పేట శీనన్న యాదవ్,యాదవ జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్, మహిళా మణులు, యువజన సంఘాలు, బీసీ సంఘాలు, యాదవ సంఘాలు అనేకమంది బీపీ మండల్ కమిషన్ చైర్మన్ జ్ఞాపకార్థం అవార్డుల ఫంక్షన్ కు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భం పురస్కరించుకొని పెద్దలందరూ ప్రసంగించారు. కీర్తిశేషులు బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ గురించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కో చైర్మన్ జక్కుల నరసింహారావు పాట పాడి సభను సంతోషపరిచారు. . బిందెశ్వర్ ప్రసాద్ మండల్ గురించి గురించి పాట పాడడం ఇదే మొదటి సారి.ఒగ్గు కళాకారులు తమ ఆటపాటలతో సభను ఉరుతలుగించిన సందర్భం మహాద్భుతం. మొదటగా బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ యాదవ్ తమ తాత గురించి మాట్లాడి ముఖ్య మంత్రి పదవి, ఎంపీ పదవి ప్రజల సేవ కోసం, సామాజిక న్యాయం కోసం తృణప్రాయంగా వదులుకోవడము బీపీ మండలకే చెల్లిందన్నారు.కేంద్ర ప్రభుత్వం నియమించిన బీసీ కమిషన్ సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా తిరిగి 40 సిఫారసులను ప్రభుత్వానికి నివేదించడం గొప్ప విశేషం అన్నారు. అందులో కేవలం రెండు మూడు మాత్రమే అమల్లోకి వచ్చిన స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పై నా అయినా కూడా బీసీలతో పాటు పేద వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యా ఉద్యోగమందు సామాజిక న్యాయమందు రాజకీయంగా ఎదుగుదల లేక పేదరికంలో బానిసలుగా జీవన సాగిస్తున్నారని న్యాయం జరగలేదని బాధ పడ్డారు. ఇకముందు కూడా తప్పనిసరి అయి ఉద్యమాలు చేసి మనం మనఓట్లు మనం వేసుకుని అధికారం సాధించుకుందామని రాజకీయంగా.. సామాజికంగా.. ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి చెందని పేద వర్గాలకు రోటిజి కప్డా.. మకాన్ (అన్నం, వస్త్రం, నివాసం)ను మనం అందించాలన్నారు. ఆత్మహత్యలు, ఆకలి చావులు లేని మరో ప్రపంచాన్ని సృష్టిద్దామని ఇందులో భాగంగా మొత్తం భారతదేశమంతా ప్రజలు ఉద్యమించాలని న్యాయపోరాటమే ఏకైక మార్గమని పిలుపునిచ్చారు. బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తన పార్టీని ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా తెలంగాణలో కూడా కార్యాలయము పెట్టడం జరిగిందని, సామాజిక న్యాయం కోసం ఎంతకైనా తెగించి పోరాటం చేద్దామన్నారు. ఇందులో భాగంగా మాజీ మినిస్టర్ సి కృష్ణ యాదవ్, సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఒట్టే జానయ్య యాదవ్, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్, మేకల లలిత యాదవ్, రాష్ట్ర బీసీ మహిళా సెక్రెటరీ విష్ణుప్రియ, యాదవ్, బేరి రామచంద్ర యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ లాంటి వాళ్లు మహిళా మణులు యువజనులు ఎన్నైనా సంఘాలు పెట్టుకున ను పోరాటం చేసి అధికారం సాధిస్తే అన్నింటికీ అదే మూలమని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య యాదవ్ తమ సందేశంలో గత 45 సంవత్సరాల నుండి పోరాటం చేస్తూనే ఉన్నా అని, అయినా రాజకీయంగా, సామాజికంగా న్యాయం సాధించలేకపోయామన్నారూ .విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగం తదితర రంగాల్లో కొంతవరకు మనం డిమాండ్లను సాధించిన అడుక్కునే పరిస్థితి మారాలన్నారు.మన ఓట్లు మనం వేసుకుంటే 50% ఓట్లతో అధికారంలోకి వస్తామని, ఇకముందు బేరి రామచంద్ర యాదవ్ మిగతా యువజనులను పెద్దలను కార్యకర్తలు అభిమానులను మహిళా మణులను ఆదర్శంగా తీసుకొని పోరాటం సాగించాలన్నారు. ప్రతి దాంట్లో నేను మీ వెంట ఉంటానని ఈ పోరాటాన్ని సాధ్యమైనంతవరకు క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీసీ నాయకుడు పార్లమెంట్ కాంటెస్ట్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈ పోరాటం ఇంతటితో ఆగదని ఇకముందు యాదవులే కాకుండా బీసీలను కూడా సమీకరించి రాజకీయ తరగతులు నిర్వహించుటకు తాను ఒక బిల్డింగ్ ని ఏర్పాటు చేస్తానని, సామాజిక రాజకీయ మరియు అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలని, అప్పుడే అధికారం సాధ్యమని, యాదవులే కాకుండా బీసీల అందరికీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీస్ ఉత్సాహవంతులు, ఉద్యమకారులకు పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం లాంటివే కాకుండా రాజకీయంగా మనమందరు పోటీ చేయాలని అన్ని విధాల మీకు సహకరిస్తానని ఈ రాజకీయ తరగతులకు సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే యువతకు మహిళలకు అభిమానులకు కార్యకర్తలకు వాలంటీర్లకు శిక్షణ తరగతులు అన్ని విధాల ఖర్చులు భరించి నా బిల్డింగ్ లోనే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తానని తెలుపడం జరిగింది. సబికులకు మరియు హాజరైన ప్రతి ఒక్కరికి తన యొక్క లక్ష్యం కొరకు తన సందేశంలో పోరాటం ఆగకూడదని ఉద్యమమే ఊపిరిని అధికారమే మాస్టర్ కి అని, అన్నింటికీ పరిష్కారం అధికారం అందుకోసం మనం పోరాడుదాం అని పిలుపునివ్వడం జరిగింది. యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మరియు యాదవ యుద్ధం నౌక సభ మేకల రాముడు యాదవ్ మాట్లాడుతూ పెద్దలందరూ సహకరిస్తున్నారు కాబట్టి ఈ ఉద్యమం ఇంతటితో ఆగకూడదని యాదవులు మరియు బీసీ కులాలన్నిటిని కలుపుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీగా ఏర్పాటు చేసి ఉద్యమం చేద్దామని,ఇందులో నా వంతు సహకారం మీ అందరికీ అందిస్తానని మీరందరూ ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. రాజ్యాధికార సాధన సమితి అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ పోరాటమే ఏకైక మార్గం అధికారమే అంతిమ లక్ష్యం మనమందరం పోరాటం చేయవలసిందే అని తప్పని పరిస్థితి ఏర్పడిందని పోరాటం చేద్దామని సభకు హాజరైన అభిమానులకు పిలుపునిచ్చారు. "బీసీ నేత" బేరి రామచంద్ర యాదవ్ తన అమూల్యమైన సందేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరూ కలిసి రావాలని రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ముందుకు వెళ్లి పోరాటం చేద్దామని ఇందులో భాగస్వాములు ప్రతి ఒక్కరు కావాలని పిలుపునిచ్చారు రిజర్వేషన్ తో మనకు సరిపోదని మేమెంతో మాకు అంత మనం ఓట్లు మనం వేసుకొని ముఖ్యమంత్రి బీసీ ప్రధానమంత్రి బీసీ అయ్యేవరకు ముఖ్యంగా యాదవులు, గౌడ్స్, ముదిరాజులు, పద్మశాలీలు అభివృద్ధి చెందిన ఇంకొన్ని కులాల వాళ్ళు ముందుకు వచ్చి ఉద్యమించుటకు తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. పేదరికం పోవడమే అంతిమ లక్ష్యం అది అధికారం వచ్చినప్పుడే సాధ్యమవుతుందన్నారు. అందుకుగాను మనమందరం పోరాటం చేద్దామని అడుక్కుంటే అధికారం మనకు ఎవరు ఇవ్వరు అని.. పోరాటం చేద్దామని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశం విజయం చేసినందుకు బీసీ పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ బాధ్యత పెద్దలందరి సహాయ సహకారాలతోని ముందుకు పోతుందని, అందది సహాయ సహకారాలే తనకు కొండంత అండ, నిండు ధైర్య మన్నారు. ఇకముందు కూడా సహకరించాలని "భేరి" కోరడం జరిగింది. ఈ సమావేశం విజయవంతం గా జరగటానికి సహకరించిన అభిమానులు, కార్యకర్తలు, ఈ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పాదాలకు నమస్కరిస్తూ, ఇకముందు కూడా ఇదే విధంగా సహకరించాలని కోరడం విశేషం. కేంద్రీయ విశ్వవిద్యాలయం పీహెచ్డీ డాక్టరేట్ శివ ముదిరాజ్ "మండల్" చరిత్రను తెలుపుతూనే విప్లవ రూపంలో ఉద్యమం చేస్తే తప్ప అధికారం మనకు రాదని, ఏ కులాన్ని ఆ కులం పెద్దలు సమీకరించుకొని సంఘాలు ఎన్నైనా కులాలు ఎన్ని ఉన్నా ఏకమై ఐకమత్యంతో అధికారం సాధిద్దామని దానికోసం పోరాటం తప్పదన్నారు. యువజనులందరూ మహిళలందరూ ఇందులో పాల్గొని ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమ రూపంలో నడిపి అధికారం సాధించాలని అందుకు పెద్దలందరూ సహకరించాలని కోరుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులందరూ కూడా పాల్గొంటారని తెలపడం జరిగింది. బిపి మండల్ అవార్డ్స్ ను ముఖ్య అతిథులను ఆహ్వానించిన పెద్దలకు మరియు లీస్ట్ ప్రకారం 44 బీపీ మండల్ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. బీసీలకే కాకుండా పేదలకు మరియు సి ఎస్ టి సేవ చేసిన వాళ్లకు ఈ అవార్డులు ఇవ్వడం జరిగింది. ముందుగా బీపీ మండల్ చిత్రపటానికి సూరజ్ మండల్, బోడి రామ్ చందర్, చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ ఉద్యమ నేత రాజారామ్ యాదవ్ పూలదండలతో సత్కరించారు. ఇందులో భాగంగా ఎద్దులతోపాటు వేయి రామచంద్ర యాదవ్ బృందం, యువజన నాయకులు కుమార్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, అందెల కుమార్ యాదవ్, స్టూడెంట్స్ స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ ఆర్ కే సాయన్న ముదిరాజ్ (బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు), చిన్ని కృష్ణ రావు యాదవ్ బిల్డర్, రాష్ట్ర బీసీ నాయకులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మేదరి సంఘం రాష్ట్ర నాయకులు గొంతు ముకుందం, బిల్డర్ కోటేశ్వరరావు యాదవ్, బిల్డర్ రఘు యాదవ్, జాతీయ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, సినిమా డైరెక్టర్ కుమారస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు గొంటు సురేష్, రాష్ట్ర బీసీ నాయకులు పట్లూరి కృష్ణమోహన్, మురళీధర్, కేంద్రీయ విశ్వవిద్యాలయం బీసీ విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ శివ, అందేలా సత్యనారాయణ యాదవ్, అందేల కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్ కొడకంచి, గోకుల్ యూత్ శివకుమార్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు పాండురంగారావు యాదవ్, గొర్రెల మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్, సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సోధాని భూమన్న యాదవ్, విద్యార్థి విభాగం బీసీ నాయకులు ప్రవీణ్ యాదవ్, తోకల శ్రీనివాస్ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శెట్టి వంశీ మోహన్ యాదవ్, లంగర్ హౌస్ డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు ఆరేళ్ల శ్రీశైలం యాదవ్, పెద్దలు అభిమానులు కార్యక్రమం మరియు మహిళా మణులు కార్పొరేటర్లు ఎంతో మంది పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని సఫలం చేయడం జరిగింది.

## ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక

- సమగ్ర సమాచారం ఆధారంగా రూపకల్పనకు కసరత్తు
- కీలక ప్రక్రియలో జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారుల పాత్ర కీలకం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బంగారు కుటుంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్డీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని 2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రీయోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్డీవో నిర్మల, తిరువూరు డీఎల్డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

## 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు పై అభిప్రాయాల సేకరణ

**ఎంపిపి పాలడుగు జోత్స్న**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి)**:నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు గుర్చి ఈనెల 17 నుండి వ తేదీ నుండి జరిగే సమావేశంలో మండల ఎంపీపీ పాలడుగు జోత్స్న పాల్గొంటున్న సందర్భంగా ప్రజా సమస్యలపై పలువురు అధికారులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని ప్రధాన సమస్యలను సామాజిక కార్యకర్తలు మరియు సర్పంచ్ ఎంపిటీసీల నుండి మరియు గ్రామీణ ప్రాంతాలలో సమస్యలను అధికారుల నుండి క్షుణ్ణంగా తెలుసుకుని ఆయా సమస్యలపై రేపు జరగబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులు గూర్చి నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో తెలియజేస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో ప్రధానంగా ఉన్నటువంటి వి టి పి ఎస్ బూడిద కాలుష్యాన్ని గూర్చి నీతి అయోగ్ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా 16వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించాలని కోరతామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు నిర్మించాల్సినటువంటి పలు కాంట్రాక్టులకు పన్నులు విధిస్తుండటంతో పన్నుల భారం ఎక్కువై కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడంలేదని ఈ తరుణంలో కాంట్రాక్టు టెండర్ ధరకు పనులు కూడా కలిపి చెల్లించాలని కోరుతామని తెలిపారు. అలాగే రాజా ప్రయోజనార్థం ప్రజలకు చేరాల్సిన సకల ప్రభుత్వ సౌకర్యాలపై తన దృష్టిలో ఉన్న ప్రతి అంశాన్ని నీతి అయోగ్ ప్రతినిధుల దృష్టికి చేర్చి ప్రజలకు ప్రయోజనం కల్పించే విధంగా ఈ సమావేశాన్ని ఉపయోగించుకుంటామని తెలిపారు. గతంలో ఆస్పిరేషన్ బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఎంపికైన ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ ఇప్పుడు జరిగే నీతి అయోగ్ 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులు గూర్చి జరిగే సమావేశంలో కూడా ఎంపిక అవ్వడంతో మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## గులాబీ దండు కదం తొక్కాలి..!

**కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి..!!- ఎంపీ వద్దిరాజు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లెందు, ఏప్రిల్ 15,(వార్తా ప్రభ ప్రతినిధి):,** వరంగల్ లో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు. మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరి ప్రియా నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇల్లెందు నియోజకవర్గ పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ లో పది లక్షల మందితో జరిగే సభలో.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడుతరోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏడాదిన్నరకే ప్రజలు విసిగి, వేసారి పోయారని అన్నారు. ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కేసీఆర్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేద్దామని భ్రమ పడుతున్న ముఖ్యమంత్రి.. తాను కూర్చున్న కుర్చీ కూడా కేసీఆర్ పెట్టిన బిక్షే అని గుర్తెరగాలని అన్నారు. కేసీఆర్ పోరాటం చేయకపోతే ఇవాళ రాష్ట్రమే వచ్చేది కాదని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ.. వరంగల్ సభ విజయవంతానికి దిశా నిర్దేశం చేశారు. బహిరంగ సభకు హాజరయ్యే ముందు పార్టీ కార్యకర్తలంతా తమ తమ గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించుకుని బయలుదేరాలని పిలుపునిచ్చారు.సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ ఆంగోత్ బిందు, డిసీసీబీ మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ నాయక్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు శీలం రమేష్, బొమ్మెర ప్రసాద్, రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్, ఏప్రిల్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి.. ఏడీఏ రమాదేవి



**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పంట పొలాల్లో భూసార పరీక్షలపై రైతులు పెంపొందించుకోవాలని రమాదేవి ఏడీఏ రమాదేవి అన్నారు. గుడివాడ రూరల్ మం॥ వలివర్తిపాడు గ్రామం రైతుసేవా కేంద్రం లో భూసార పరీక్షలపై మండల వ్యవసాయశాఖ అధికారి బోలెం అనంతలక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రమాదేవి మాట్లాడుతూ భూమి సారవంతంగా ఉంటేనే మంచి దిగుబడులు వస్తాయన్నారు. తొలుత విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వినియోగించడం వల్ల భూమి సారం కోల్పోతుందన్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం భూసార పరీక్షలు చేసి, వాటి స్థితిగతులను రైతులకు తెలియజేయాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయశాఖ ఈ దిశగా కార్యాచరణ ఎరువులు వినియోగించాలంటే భూమిలో ఎలాంటి పోషకాలు ఉన్నాయి? ఇంకా ఏమి అందించాలో తెలియాల్సి ఉంటుందన్నారు. అది కేవలం భూసార పరీక్ష ద్వారా మాత్రమే తెలుస్తుందని, కావున రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని రమాదేవి కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఆంజనేయరావు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు వి.అనిత, అనూష, డి.ప్రదీప్, సాయి వాసు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖో -ఖో రాష్ట్ర పురుషుల జట్టుకు కాంస్య పతకం..

- కోచ్ మడక ప్రసాద్, క్రీడాకారులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు..



**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** గత నెలలో ది. 21/3/2025 నుండి 24/3/2025 వరకు ఢిల్లీలో వినయ్ మార్గ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఖో ఖో టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్ పురుషుల టీం బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ నేపథ్యంలో టీం సభ్యులందరూ మంగళవారం రాష్ట్ర క్రీడా శాఖ మాత్యులు ఎం. రాంప్రసాద్ రెడ్డిని కలవడం జరిగినది. వారు ఎంతో సంతోషించి క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారుల తరఫున స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగినది. ఈ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ కు బ్రాంచ్ మెడల్ సాధించడంలో ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారులు అడిగినటువంటి స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్ మడక ప్రసాద్, కే హనుమంతరావు, సీనయ్య, ధనాల రాజ్ కుమార్, వీర్ నాయుడు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసరాలు, ఫ్యాన్లు పంపిణీ




**అమలాపురం,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అమలాపురం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు భారతీయ స్టేట్ బ్యాంకు రీజినల్ కార్యాలయం వారు సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా హాస్టల్ విద్యార్థులకు వేసవిని దృష్టిలో ఉంచుకుని సీలింగ్ ఫాన్స్,నిత్యవసర వస్తువులను ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ ఏం. వి. వి. ఎమ్.కృష్ణ చేతుల మీదుగా పంపిణీచేశారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంకు తరపున తమవంతు సహాయ సహకారాలు గా ఫ్యాన్లు, నిత్యవసర వస్తువులను పిల్లలకు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ డిప్యూటీ మేనేజర్ సందీప్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి... ఫైర్ ఆఫీసర్ గుమ్మడి వెంకటేశ్వరరావు..



**కృత్తివెన్ను,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాప సేవ ల శాఖ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా బంటుమిల్లి మండలంలో మంగళవారం స్థానిక కేంద్రాధికారి అయిన గుమ్మడి వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి స్థానిక బస్టాండ్ సెంటర్ మరియు వైయస్సార్ యానాదుల కాలనీ నందు ప్రజలకు వ్యాసవికాలం సందర్భంగా ప్రతి ఒక్కరు అగ్గి ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ముఖ్యముగా ప్రమాదాలు జరిగినప్పుడు బాధపడటం కంటే ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిది అని అన్నారు కార్యక్రమం అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు కరపత్రంలో ఉన్న జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు ప్రమాదం జరుగుతున్నప్పుడు వెంటనే 101 మరియు 08672232201. ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

## గుడివాడ ప్రజలకు ఉపాధి కల్పనపై ఎమ్మెల్యే రాము ఫోకస్ : టిడిపి అధ్యక్షుడు దింట్యాల

- తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో.. మహిళలకు జాబ్ మేళా
- ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు గుడివాడ మహిళలకు ఉద్యోగ అవకాశాలు..





**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** స్థానిక కైకాల కళామందిర్ ప్రాంగణంలో తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ ఉద్యోగ అవకాశాల కల్పన కార్యక్రమంలో గుడివాడ 36 వార్డుల పరిధిలోని మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తన్వి ఫుడ్స్ సంస్థ జనరల్ మేనేజర్ గంగాచారి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి మేరకు గుడివాడలో 100 మంది వరకు మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించినట్లు వెల్లడించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ గుడివాడ ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా వందలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందినట్లు ఆయన తెలిపారు. ఒకవైపు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూనే... మరోవైపు ప్రజల శ్రేయస్సుకు ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషి ఎనలేదని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు. వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం.. పలువురు మహిళలకు తన్వి సంస్థలు ఉద్యోగాలు ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తన్వి ఫుడ్స్ లిమిటెడ్ ప్రొడక్షన్ హెడ్ ఎం. బాలాజీ, ఫెసిలిటీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, గుడివాడ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, పంద్రాజు సాంబశివ రావు, సయ్యద్ జబీన్, విశ్వనాథ్, కోడూరి ప్రభు, దేవది నాగేశ్వరరావు, బూరాడ మధు, గుడివాడ 36 వార్డుల పరిధిలోని పలువురు టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## అగ్ని సురక్షిత భారత దేశానికి ఐక్యమవ్వండి

- గుడివాడ -బస్టాండ్ & రైల్వే స్టేషన్ ప్రాంగణాల్లో అగ్నిమాపక సిబ్బందిచే వివిధ రకముల విన్యాసాలు..





**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 -20లో భాగంగా రెండవ రోజు సందర్భముగా గుడివాడ పట్టణంలో గల ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సు స్టాండ్, గ్యారేజ్ అలాగే గుడివాడ రైల్వే స్టేషన్ ప్రాంగణం వద్ద అగ్నిమాపక సిబ్బందిచే వివిధ రకముల విన్యాసాలు చేయడం జరిగినది. 1). అగ్నిప్రమాదాలు ఏ విధముగా ఎలా నియంత్రిచడము జరుగుతుందో వాటర్ డెమో ద్వారా వివిధ రకముల బ్రాంచ్ పైపులు ఉపయోగించి ప్రత్యక్షముగా చూపడం 2). వంట గదిలో గ్యాస్ లీక్ అయినప్పుడు భయపడకుండా గ్యాస్ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసే విధానము, గ్యాస్ లీక్ అయ్యి మంటలు వ్యాపించినపుడు ఆ మంటలను మనకు అందుబాటులో ఉన్న వస్తువులతో ఏ విధముగా ఆర్పవలెను అనే విషయాలను సిబ్బంది చూపుతూ స్థానిక ప్రజల ద్వారా కూడా అగ్ని ప్రమాద నివారణ మెళకువలు చూపించారు. 3) విద్యుత్ అగ్ని ప్రమాదములు జరిగినప్పుడు ముందుగా ఎలక్ట్రిల్ మెయిన్ ను ఆపిన తర్వాత అగ్ని ప్రమాదమును నివారించే ప్రయత్నం చేయ్యాలని తెలిపారు. 4). ఒక వేళ శరీరమునకు మంటలు అంటుకున్నట్లయితే పరిగెత్తకుండ, మంటలు అంటుకున్న చోటునే క్రింద పడుకుని అటు ఇటు దొర్లవలెను లేదా దళసరి దుప్పటి / రగ్గులను కప్పుకొనవలెను అని స్థానికుల్లో అవగాహన కల్పించారు. 5). అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలను ఎలా ఆర్పుట జరుగుతుందో అగ్నిమాపక సిబ్బంది వద్ద ఉన్న పరికరములతో ఏ విధముగా మంటలను ఆర్పుతారో అనే విషయాలను ప్రత్యక్షముగా చూపించారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదం సంభవించినపుడు మీరు వెంటనే ఫోన్ నెంబర్ (ల్యాండ్ లైన్ 08674-242299), టోల్ ఫ్రీ నంబర్స్ 101, 112, 108, 100 లకు ఫోను చేయాలనీ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జె. అంజనేయులు పేర్కొన్నారు.

## తిరుపతి జిల్లా టెన్నికాయిట్ నూతన కార్యవర్గం ఎన్నికలు : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.వి.సత్యనారాయణ



**తిరుపతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియేషన్ ద్వారా తిరుపతిలో నూతన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఏర్పాటు చేయుటకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం కోసం ఈనెల 20 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక కలశం బిల్డింగ్ దగ్గర ఉన్న అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల టెన్నికాయిట్ మండల సంఘాలు, క్లబ్బులకు సంబంధించి ముందుగా తమ పేర్లను 93944 25459 నెంబర్ కు కాల్ చేసి నమోదు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎవరైతే తమ పేర్లను ముందుగా నమోదు చేసుకుంటారు వారితో తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ నెల 20 వ తేదీన ఎన్నికల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## పుల్లూరు లో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

- రూ.58 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి





**మైలవరం (పుల్లూరు),ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో 1,145 మీటర్ల పొడవునా నిర్మించిన సిమెంట్ రహదారులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించా రు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడు తూ గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న రహదారుల అభివృద్ధి కూడా త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని, ఇందుకు కావలసిన స్థలాన్ని సేకరించాలని స్థానిక నాయకులకు సూచించారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 74 ఏళ్ళ వయసులో కూడా నిరంతరం కష్టపడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో మనమందరం ఐకమత్యంగా ప్రజలకు విశేష సేవలను అందించాలన్నారు. ఇబ్రహీంపట్నంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సూత్ర పాయంగా అంగీకరించిందని వెల్లడించారు. రాజధాని అమరావతి అభివృద్ధితో మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

**చిలుకూరువారి గూడెంలో వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రారంభం:** మైలవరం మండలం చిలుకూరువారిగూడెం లో సబ్సిడీపై రైతులకు మంజూరు చేసిన వ్యవసాయ యంత్ర పరికరాలను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించారు.అనంతరం గ్రామం లో గోకులం షెడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొనకాల నాగలక్ష్మి, పంచాయతీరాజ్ డిఇ సుధ, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'మన చంద్రన్న- అభివృద్ధి-సంక్షేమ విజనరీ' పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్ధన్ రూపొందించిన మన చంద్రన్న పుస్తకం
- 700 అంశాలతో పాకెట్ సైజ్ పుస్తకం రూపకల్పన



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** 'మన చంద్రన్న అభివృద్ధి-సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ రూపొందించిన ఈ పుస్తకాన్ని మంగళవారం సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా పోషించిన పాత్ర, రాజకీయ అరంగ్రేటం వంటి అంశాలు చిత్రాలతో కూడిన పుస్తకాన్ని రూపొందించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో పోషించిన పాత్రను గురించి పొందుపరిచారు. అలిపిరిలో బాంబు ఘటన, వస్తున్నా మీకోసం పాదయాత్ర, ప్రజా పోరాటాలను గురించి వివరించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన పబ్లిక్ పాలసీలు ఉమ్మడి ఏపీలో ఏ విధంగా ప్రభావం చూపించాయి, దేశంలో ఎటువంటి ముద్ర వేశాయో పుస్తకంలో వివరించారు. వ్యవసాయాభివృద్ధి, నదుల అనుసంధానం ఇలా 700 అంశాలతో పాకెట్ సైజ్ పుస్తకాన్ని రూపొందించారు.

## శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ..



**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో.. సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక మార్కెట్ సెంటర్ నందు గుండు మెడ రఘు వితరణతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సేవా సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు దేవరపల్లి కోటితో కలిసి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గారావు, ట్రెజరర్ వికృతి సత్యం, గౌరవ అధ్యక్షులు పోతురాజు, గౌరవ సలహాదారులు రాఘవయ్య, పాతూరు నాని, శ్రీకాంత్, మాణిక్యాలరావు, రాముడు, రాఘవులు, మణికంఠ సింగర్ కృష్ణ, మోహన్, కొడాలి నాగేశ్వరావు, త్రినాథ్, మురళీ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీకి సహకరించిన సభ్యులందరికీ పేరుపేరునా శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం గుడివాడ నియోజక వర్గం కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది.

## ఘనంగా ఎన్‌జిజిఓ ఫరీద్ భాషా పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఎన్‌జిజిఓ అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ ఫరీద్ భాష పుట్టినరోజు వేడుకలను వలివర్తిపాడు రోడ్ లోని ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ కొడాలి సోమ సుందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫరీద్ భాష సేవా తత్పరుడని, ల్యాబ్ టెక్నీషియన్‌గా ఆయన ఎంతగానో నైపుణ్యం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా పలు ప్రజాసంస్థల్లో తన వంతు బాధ్యత పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏ.పి ఎన్‌జిజిఓ సెక్రటరీ సిహెచ్ విద్యాసాగర్ చరవాణి ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్ డి.ఆర్.బి. ప్రసాద్, గాదె మోహన్ బాబు, తాడిపర్తి శ్రీనివాసరావు, కొడాలి రామ్మోహన్రావు, పి రాందేవ్, కె. శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎన్.ఆర్. కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థులు పారిశ్రామిక సందర్శన




**గుడివాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** పరిశ్రమలను సందర్శించడం వలన ఎం.బి.ఎ. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ అన్నారు. విద్యార్థులు కృష్ణాజిల్లా పెరికిగూడెంలోని వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భముగా సీనియర్ మేనేజర్ (హెచ్.ఆర్. అండ్ అడ్మినిస్ట్రేషన్) శ్రీనివాస్ వేదాంతం మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో ప్రత్యక్ష జ్ఞానం సంపాదించడం వలన విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపోదించు కుంటారన్నారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ సీనియర్ హెచ్.ఆర్. ఎం.బసవ టైల్స్ తయారీ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ లో టైల్స్ లో వివిధ రకాలు తయారు చేయడం ప్రత్యక్షంగా చూపించారు అలాగే అంజని వాళ్ళ స్వంత తయారి బ్రాండ్ అని, ప్యాకేజింగ్ మరియు అమ్మకాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం, వి.విజయ కుమారి విద్యార్థులను పర్యవేక్షించారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి



**నందిగామ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** స్థానిక కుమ్మర బజార్ లో నివాసం ఉంటున్న సాంబుల రామకృష్ణారెడ్డి కుమారుడు శివ సాయి కృష్ణారెడ్డి 13 సం " నలుగురు స్నేహితులతో కలిసి మునేటి బ్రిడ్జి క్రింద స్నానానికి వెళ్లి లోతులో పడి మృతి చెందాడు.శివ సాయి మరియానివాస్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు.మంగళవారం స్కూల్ కి వెళ్లిన సాయి మధ్యాహ్నం నుంచి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లినట్లు సమాచారం.బాలుడి మరణాన్ని విన్న తల్లి ఆస్పత్రిలో సొమ్మసిల్లి పడిపోయింది.తండ్రి బాలుడికి ఏమీ కాలేదు చెబుతుంటే చూసేవారికి కన్నీళ్లు ఆగలేదు .ఆ తండ్రి బాధ వర్ణనాతీతం. కుమ్మరిబజారు అంతా దుఃఖ సాగరంలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

# లఘు ఖనిజ విధానం 2025

● మైనింగ్ రంగానికి ఊరట, ఎంఎస్ఎంఈలకు లాభం చేకూర్చేలా కేబినెట్ ఆమోదం

● పునరుజ్జీవన దిశగా కీలక అడుగు: గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో మంగళ వారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో, ఖనిజ రంగాన్ని పునరుజ్జీవింపజేయడమే లక్ష్యంగా లఘు ఖనిజాలపై రూపొందించిన "ఏపీ మైనర్ మినరల్స్ పాలసీ 2025" ను ఆమోదించింది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) ఒకప్పుడు 3.53 శాతం వంతు ఇచ్చిన మైనింగ్ రంగం 2023-24 నాటికి 2.71 శాతానికి పడిపోవడంతో, ఈ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించింది. 2022లో వచ్చిన విధానంలో గవర్నమెంట్ భూములపై లీజుల కోసం దరఖాస్తుల ప్రాతిపదికను రద్దు చేయడంతో 6,000 పైగా దరఖాస్తులు అనర్హమయ్యాయి. కొత్త విధానంలో, మార్చి 2022 నాటికి పెండింగ్‌లో ఉన్న ఈ దరఖాస్తులను "ఫస్ట్ కమ్ %-% ఫస్ట్ సర్వ్" ఆధారంగా పరిష్కరించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇవి ఒక్క సంవత్సరం పాటు మాత్రమే అర్హత కలిగి ఉంటాయి.

**సమతుల్యమైన లీజు మంజూరు విధానం..** ఇల్లు నిర్మాణం, నీటి ప్రాజెక్టులు, రహదారి అభివృద్ధి కోసం అవసరమైన గ్రానైట్, రోడ్ మెటల్ వంటి బిల్డింగ్ మెటీరియల్స్‌కు దరఖాస్తు విధానం కొనసాగుతుంది. సిలికా శాండ్, డోలోమైట్ వంటి ఇండస్ట్రియల్ ఖనిజాలకు ఉత్పత్తితో అనుసంధానించిన ప్రీమియంతో వేలం విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. పట్టా, డీకేటీ, అటవీ భూములపై దరఖాస్తుల ద్వారా లీజుల మంజూరు కొనసాగుతుంది.

**ఫీజులు, ప్రీమియంపై సవరణలు, లీజు గడువు పెంపు..** లీజు మంజూరుకు సంబంధించిన ప్రీమియాన్ని డెడ్ రెంట్ పై 10 రెట్లు నుంచి 5 రెట్లకు తగ్గించారు. ఈ మొత్తాన్ని 2%-%3 ఏళ్లలో రెండు ఈజీ ఇన్‌స్టాల్‌మెంట్లుగా చెల్లించవచ్చు. లేబర్ ఇంటెన్సివ్ పరిశ్రమల సహాయార్థం స్లాబ్‌లకు మరింతగా తగ్గించి 3 రెట్లు చేశారు. డెడ్ రెంట్లు ఇకనుంచి త్రైమాసికంగా కాకుండా వార్షికంగా సీజినియరేజ్ ఫీపై సర్దుబాటు చేయనున్నారు. కొత్తగా మంజూరు అయ్యే గ్రానైట్, ఇండస్ట్రియల్ మినరల్స్ లీజులు 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు పెంచారు. రోడ్ మెటల్ (క్యాప్టివ్ క్రషింగ్ యూనిట్ల కోసం) లీజులు 15 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు, మిగిలిన ఖనిజాల కోసం 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలకు పెంచారు. గతంలో 10 రెట్లు డెడ్ రెంట్ చెల్లించి లభించిన లీజులకు కూడా ఈ కొత్త గడువులు వర్తింపజేయబడతాయి.

**కోవిడ్ లెవీ రద్దు: ప్రవీణ్ కుమార్..** 2021లో కోవిడ్ ఖర్చుల నిమిత్తం విధించిన "కన్సిడరేషన్ అమౌంట్" ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు మైనింగ్ శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. కొత్త విధానంలో స్పష్టమైన టన్నేజ్ ఆధారిత సీజినియరేజ్ ఫీ విధానం అమలు చేయబడుతుంది. ప్రత్యేకంగా డోలమైట్, షేల్, స్లేట్‌లపై ఎలాంటి అదనపు భారాలు ఉండవు, పోటీతత్వం ఉన్న రాష్ట్రాల నుంచి పరిశ్రమలు వలసకు గురికాకుండా చూస్తారు.

**పూర్తి డిజిటలైజేషన్..** లీజు దరఖాస్తు నుంచి సర్దుబాటు, ట్రాన్స్ఫర్, పునరుద్ధరణ, మరియు కంప్లయన్స్ వరకు అన్నీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో చేయనున్నారు. డ్రోన్లు, సీసీటీవీలు, వెయ్‌బ్రిడ్జులు, మైన్ సర్వైలెన్స్ సిస్టమ్ ద్వారా మైనింగ్‌ను రియల్ టైంలో మానిటర్ చేస్తారు.

**వ్యర్థాల నిర్వహణ, శాస్త్రీయ ముగింపు..** డంపింగ్ కోసం అదనపు భూమిని లీజులో భాగంగా మంజూరు చేస్తారు. లైమ్‌స్టోన్ లేదా గ్రానైట్ వ్యర్థాల డంపింగ్‌కు అనుమతి ఉంటుంది. అలాగే, ఖాళీ గవర్నమెంట్ భూముల్లో లేదా ముగిసిన లీజుల్లో ఉన్న ఓవర్‌బర్డెన్ డంప్స్‌కి వేలం ద్వారా వినియోగం కల్పించనున్నారు.

**పాత సమస్యల పరిష్కారానికి ఓటీఎస్..** గత సంవత్సరాల్లో పెండింగ్‌లో ఉన్న లీజు వివాదాలు, పద్ధతులు పరిష్కరించేందుకు ఒక సంవత్సరం పాటు ఒకసారి మాత్రమే లభించే ఓటీఎస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. జరిమానాలను 10 రెట్ల నుంచి 2 రెట్లు, 5 రెట్ల నుంచి 1 రెట్టుకు తగ్గించారు. మైనింగ్ కార్యాలయాల ముసుగులో ఉన్న గనులు మళ్లీ తెరవడానికి ఇది దోహదపడుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి రావలసిన రాబడులు సమర్థవంతంగా వసూలు చేయగలుగుతారు.

**బాధ్యతాయుతమైన మైనింగ్ %-% ప్రభుత్వ సంకల్పం..** ముందస్తు క్లియరెన్స్ కోసం ఖనిజ, రెవిన్యూ, అటవీ, పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి శాఖలతో కూడిన ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కమిటీ ఏర్పాటు చేస్తారు. కుటుంబ సభ్యులకు లీజు బదిలీపై ఫీజును మాఫీ చేస్తారు. గత పాలనలో చిన్న మైనర్లకు తలుపులు మూసివేయగా, ఇప్పుడు వారి కోణంలో చక్కటి విధానం తీసుకొచ్చామని గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ విధానం కు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఏపీ మైనర్ మినరల్స్ పాలసీ 2025 అనేది లీజుదారుల కేంద్రంగా, పారదర్శకంగా, ప్రగతిశీలంగా రూపొందించబడిందని ప్రవీణ్ కుమార్ చెప్పారు. ఇది స్థానిక ఉద్యోగావకాశాలు, బాధ్యతాయుత మైనింగ్, పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంపొందించడానికి బలమైన అడుగుగా నిలుస్తుందన్నారు.

# భూగర్భజలాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

● పంట కుంటలు ఏర్పాటుతో బహుళ ప్రయోజనాలు ● వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి. ● పొందుగల గ్రామంలో నీటి కుంట ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** భూగర్భజలాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,రానున్న వర్షాకాలం నాటికి పంట కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలంలోని పొందుగల గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి కుంటలు ఏర్పాటుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు.పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని రైతులకు వివరించాలన్నారు.వరుసగా రెండేళ్ళు వర్షాలు లేకుంటే అనావృష్టి వస్తుందన్నారు. దీన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే నీటి కుంటల ఏర్పాటు అనివార్యమన్నారు.భవిష్యత్ తరాల వారు నీటి కోసం ఇబ్బందులు పడకుండా అందరూ ఇప్పటినుంచే బాధ్యతగా వ్యవహరించా లని పిలుపునిచ్చారు.వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇస్లావతు ప్రసన్న రాణి, ఎన్డీఏ కూటమి నాయకులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాథ మృతదేహాలను ఉచితంగా అంత్యక్రియలు అందరికీ ఆదర్శం

● భాను అంబేద్కర్ ను ఘనంగా సత్కరించిన కలెక్టరు షాన్ మోహన్ సగిలి



**కాకినాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** కలెక్టరు కార్యాలయంలోని కోర్టు హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కూపర్ భాను అంబేద్కర్ ను జిల్లా కలెక్టరు షాన్ మోహన్ జిల్లా అధికారులతో కలిసి ఘనంగా సత్కరించి, ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ అనాధ మృతదేహాలను ఉచితంగా స్వయంగా అంత్యక్రియలు చేయడం చాలా సహసంతో కూడిన పని అని, ఇటువంటి సేవా దృక్పథంతో పనిచేయడానికి ఎంతో పెద్దమనసు ఉంటేనే తప్ప ఇటువంటి కార్యక్రమాలను చేయలేరని ఈ సందర్భంగా అంబేద్కర్ ను కొనియాడారు. ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన అతడే ఆ నలుగురు అనే క్యాప్షన్ తో కూపర్ భాను అంబేద్కర్ గురించి ఒక వార్త ప్రచురితమైందని ఆ వార్తను చూసిన వెంటనే అతనిని సత్కరించాలని సంకల్పించు కున్నానని జిల్లా కలెక్టరు తెలిపారు. కాకినాడ పట్టణంలో ఉంటూ భార్య ఇద్దరు కుమారులు ఉన్న అంబేద్కర్ కాకినాడ సమీప ప్రాంతాలలోని అనాధ మృతదేహాలను స్వయంగా అంత్యక్రియలు చేయడం అంటే పెద్ద సాహసమని కలెక్టరు అన్నారు. సమాజంలో అందరికీ ఆదర్శప్రాయమైన పని చేస్తున్న అంబేద్కర్ ను ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కూపర్ అంబేద్కర్ కుటుంబ సభ్యులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి జెఏసి ఉమ్మడి కార్యదర్శిగా రామ్మోహన్ రావు



**కాకినాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శిగా కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సాదనాల రామ్మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాధనాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అల్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ సగరపు చిన్న పాపారావు, కొప్పిశెట్టి కృష్ణ, ట్రెజరర్ గోపి, లక్ష్మణరావు, రామకృష్ణ ముమ్మిడి శ్రీనివాస్, టేకి శ్రీనులు కలిసి అభినందనలు తెలిపారు.

# శ్రీవారి ప్రసాదాల నాణ్యతపై ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసలు

**తిరుపతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న ప్రసాదాల నాణ్యత, రుచి ఇటీవల కాలంలో ఎంతో మెరుగుపడిందని మాజీ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని తెలిపిన ఎల్వీ సుబ్రహ్మణ్యం, తిరుమలలో లభిస్తున్న ప్రసాదాల నాణ్యతలో వచ్చిన మార్పును ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి ఎంతో పెరిగిందని, ఈ మార్పు భక్తులకు సంతోషాన్నిస్తోందని అన్నారు. ప్రసాదాల నాణ్యత పెంపునకు, భక్తిశ్రద్ధలతో వాటిని అందించడానికి కృషి చేస్తున్న టీటీడీ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందించడం స్వామివారి సేవలో భాగమని, అది ప్రస్తుతం చక్కగా జరుగుతున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు తిరుపతిలో జరిగిన ప్రముఖ వాగ్గేయకారులు, స్వర్గీయ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభకు హాజరైనట్లు ఎల్వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో ఒక సామాన్య భక్తుడు ఎంత గొప్ప గాయకుడిగా, సంగీతకారుడిగా ఎదిగారో బాలకృష్ణ ప్రసాద్ జీవితం నిదర్శనమని అన్నారు.

# మిత్ర హాస్పిటల్లో అందుబాటులోకి థులియం ఫైబర్ లేజర్ చికిత్సలు

● కిడ్నీల్లోని రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక సాంకేతికత ● కోతలు, కుట్లు లేకుండా అత్యంత కచ్చితత్వంతో కిడ్నీల్లో రాళ్ల తొలగింపు ● పేషెంట్లు త్వరితగతిన కోలుకునే అవకాశం ● ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యం ● మిత్ర హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మర్రివాడ



**విజయవాడ,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మిత్ర హాస్పిటల్ వైద్య బృందం.. తమ హాస్పిటల్లో మరో అత్యాధునిక సాంకేతిక సంపత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కిడ్నీల్లో రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యారావుపేటలో మిత్ర హాస్పిటల్లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మర్రివాడ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ అత్యాధునిక సాంకేతికత విభాగం ద్వారా మూత్రపిండాల్లోని రాళ్లను అత్యంత కచ్చితత్వంతో తొలగించవచ్చని అన్నారు. ఎటువంటి కోతలు, కుట్లు లేకుండా సూక్ష్మ పద్ధతి ద్వారా అత్యంత ప్రభావవంతంగా చికిత్స పూర్తవుతుందని, సంక్లిష్టమైన చికిత్సలను సైతం ఈ టెక్నాలజీ సరళతరం చేస్తుందని వివరించారు. చికిత్సాంతరం పేషెంట్ త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని, చికిత్స చేసిన రోజు లేదా ఆ మరుసటి రోజునే పేషెంటును హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేయవచ్చని తెలిపారు. కిడ్నీ స్టోన్స్, ప్రోస్టేట్ చికిత్సల్లో గేమ్ చేంజర్ అని చెప్పదగిన టీఎఫ్ఎల్ చికిత్స ద్వారా సమీప కణజాలానికి ఎటువంటి నష్టం కలుగకుండా చికిత్సనందించవచ్చని, గట్టిగా ఉన్న పెద్దరాళ్లను సైతం ఈ చికిత్స ద్వారా సులభంగా తొలగించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. మూత్ర ద్వారం సరిగా లేకపోవడం, మూత్రంలో మంట, అధిక మూత్రం, మూత్రం తెల్లగా ఉండటం, ప్రోస్టేట్ గ్రంథి ఆపరేషన్లు, స్త్రీలలో మూత్రం నియంత్రించుకోలేకపోవడం, మూత్రనాళం, మూత్రాశయంలో రాళ్లు, కిడ్నీల్లో రాళ్లు, మూత్రపిండాలు, మూత్రనాళం, మూత్రాశయం సంబంధిత క్యాన్సర్లు, బీర్జమునకు సంబంధించిన ఆపరేషన్లు, సెక్సువల్ సమస్యలు, సంతానలేమి సమస్యలు, కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యలు, కిడ్నీ వాపు సమస్యలు, చెడిపోయిన కిడ్నీ తొలగించుట, చిన్నపిల్లలో మూత్రనాళ సమస్యలకు మిత్ర హాస్పిటల్లోని యూరాలజీ విభాగంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ సతీష్ తెలియజేశారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన థులియం ఫైబర్ లేజర్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ తదితర చికిత్సలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# పూరగుట్టలో సిమెంట్ రోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు







**మైలవరం,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** మైలవరంలోని పూరగుట్ట వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.64 లక్షలతో 1080 మీటర్ల పొడవునా నిర్మించిన సిమెంట్ రహదారిని స్థానిక ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పూరగుట్ట ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.ఎన్నో ఏళ్ల కల ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కృషితో కార్యరూపం దాల్చిందని పూరగుట్ట నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పశువుల నీటి తొట్టెను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రాము,ఎంపిపి ఇస్లావతు ప్రసన్న రాణి,గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మ, ఉపాధి హామీ పథకం సిబ్బంది,ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపల్లిలో పేదరికంలో విరిసిన కుసుమం

● చేజర్ల ప్రభుత్వ కళాశాలలో ప్రధమ స్థానంలో జి.ఎలీషా ● ఇంటర్ సెకండియర్ లో 953 మార్కులు కైవసం




**చేజర్ల,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** ఇంటర్మీడియట్ ఫలితాలలో చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగినది.ఈ కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో ఉలవపల్లి గ్రామానికి చెంది పేదరిక కుటుంబానికి చెందిన శ్రీరాములు సునీత కుమారుడు జి.ఎలీషా 1000 మార్కులకు గాను 953 మార్కులు సాధించి చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకి పేరు తెచ్చిపెట్టారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థాయిలో వచ్చిన ఆ విద్యార్థి ఎలీషాను కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ ఘనంగా అభినందించడం జరిగినది.విద్యార్థి జి.ఎలీషా మాట్లాడుతూ నేను ప్రథమ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కారణం మా బాబాయి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మంచి విద్యాబోధన నేర్పుతూ మాకు అత్యంత సన్నిహితమైన దగ్గర బంధువు కాలేషా అని తెలిపాడు.ప్రతిరోజు ఆయన ఒక గురువులా ఆయన నాకు తెలియని ఎన్నో సూచనలు సలహాలు ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమయినాడు. ఇది పూర్తిగా ఆయన సాధించిన ఘనత గానే నేను భావిస్తున్నాను అని పేర్కొన్నాడు.

**తల్లిదండ్రుల ప్రేరణ :** పేదరికంలో బతుకుతున్న మాకు చదువు పెద్ద భారంగా మారింది. పేదరికంలో ఉన్న కూడా ఎలాగైనా మా అబ్బాయిని చదివించాలనే సంకల్పంతో పేదరికం చదువుకు ఆటంకం కాకూడదని కూలి పనికి పోయి కష్టం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.మా కష్టానికి ఫలితంగా మా అబ్బాయి ఎలీషా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితం సాధించినందుకు మాకు చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.మా అబ్బాయిని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకుడిని చేసేందుకు మరింత కష్టపడతామని వారు తెలిపారు.

**గ్రామస్తుడు సయ్యద్ కాలేషా :** జి ఎలీషా అనే విద్యార్థి చదువులో చాలా చురుకుగా ఉన్నాడని గమనించి అతన్ని ఎలాగైనా మంచి మార్కులు సాధించే విధంగా మంచి విద్యాబోధనను అందించాలనే తపనతో నాకుమరియు తెలిసిన కొంత విద్యాభ్యాసాన్ని అతనికి నేర్పించడం జరిగినదని మేము చెప్పిన సూక్తులు సలహాలు సూచనలు పాటించి ఆ విద్యార్థి 953 మార్కులు సాధించడంతో ఉలవపల్లి గ్రామస్తుడుగా మరియు వారికి అతి సన్నిహితంగా దగ్గరగా ఉన్న వ్యక్తిగా వారి ఇంట్లో ఒక్కడిగా ఉన్న నాకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు.ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ ఎదుగుతూ విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# రాజధాని పనుల కోసం గ్రావెల్ కొండలను పరిశీలించిన మంత్రి



**అమరావతి,ఏప్రిల్ 15 (వార్తాప్రభ) :** అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ.ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని,దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు..రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.. మంగళగిరి, తాడేపల్లి,గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని మంత్రి తెలిపారు... అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని,.అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్ ను కోరుకుంటున్నారని అన్నారు.భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రెయిన్లు,ఇతర మౌళిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు.ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు.అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు.అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.

**గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యం..** గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.పనులు మధ్యలో నిలిపివేసి న నాటి ప్రభుత్వం. అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది.దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు.అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు...మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి.ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ.గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారని,అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు.అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు.ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు.

**మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి..** రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు మంత్రి నారాయణ...ఒక నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళు_న్నామన్నారు...ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు...ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188